http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

బుధవారం 16 ఏప్రిల్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

# జగన్ రెచ్చగొడుతున్నారు



- సీఎం చంద్రబాబు ఆగ్రహం
- కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపాటు
- ఎస్వీ గోశాల, పాస్టర్ ప్రవీణ్, వక్ఫ్ బిల్లుపై మతాలను రెచ్చగొడుతున్నారు
- రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదు

సచివాలయంలో మంత్రివర్గ సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు మంత్రులతో తాజా రాజకీయ పరిణామాలు, వివిధ అంశాలపై చర్చించారు. కుల, మత ప్రాంతాలను జగన్ రెచ్చకొడుతున్నాడని సీఎం మండిపడ్డారు. తిరుపతి గోశాల అంశం, పాస్టర్ ప్రవీణ్ - మిగతా 2 లో

# ఏపీ కేబినెట్ సమావేశం

- పలు కీలక అంశాలపై చర్చ
- సచివాలయంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర మంత్రివర్గ సమావేశం
- సీఆర్డీఏ 46వ అథారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలపనున్న మంత్రివర్గం




# 'స్వయంప్రతిపత్తి' కోసం తమిళనాడు




- స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం
- తమిళనాడు స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీ గవర్నర్ ఆర్‌ఎన్ రవితో విభేదాల వేళ తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం
- రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపణ

# సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం




- నోవాటెల్ హెూటల్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఉన్న లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య
- 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో సమస్య
- డోర్లు వేయకముందే 2 అడుగుల మేర కిందకు జారడంతో వెంటనే సీఎం సెక్యూరిటీ, హెూటల్ సిబ్బంది అప్రమత్తం

# మే 2కు వాయిదా పడిన మోదీ అమరావతి పర్యటన!




అమరావతి రీ స్టార్ట్ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఆహ్వానించిన ప్రభుత్వం

# తెలంగాణలో కొలువుల జాతర!




- త్వరలో 20 వేల పోస్టుల భర్తీకి ప్రభుత్వం సమాయత్తం!!
- నోటిఫికేషన్లకు తెలంగాణ సర్కారు సమాయత్తం
- 20 వేల పోస్టుల భర్తీకి అవకాశం
- నెలాఖరులోగా ప్రక్రియ ప్రారంభం
- త్వరలో ఖాళీల గుర్తింపు

# గీత దాటితే ఊరుకునేది లేదు



- సీఎల్పీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి సీరియస్
- శంషాబాద్ నోవాటెల్ వేదికగా కాంగ్రెస్ పార్టీ సీఎల్పీ సమావేశం
- ముఖ్య అతిథిగా హాజరైన సీఎం రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచన

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎల్పీ సమావేశంలో సీరియస్ అయ్యారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. శంషాబాద్?లోని నోవాటెల్ హెూటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో సీఎం పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ముందు మాట్లాడారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని తెలిపారు.ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదు : మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠాన నిర్ణయమే ఫైనల్ అంటూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు. విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగంలేదన్నారు. జనంలోకి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి ప్రభుత్వ - మిగతా 2 లో

## మొదటిపేజీ తరువాయి

# ఏపీ కేబినెట్ సమావేశం



అమరావతి సచివాలయంలో నేడు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం జరగనుంది. సీఆర్డీఏ 46వ ఆథారిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలపనుంది. అమరావతి నిర్మాణం కోసం అవసరమైన నిధులు సమీకరించుకునేందుకు సీఆర్డీఏ కమిషనర్‌కు అనుమతి ఇవ్వనుంది. రాజధాని పరిధిలో 92 పనులకు గాను 65 వేల కోట్లు అవసరం అవుతాయని అంచనా వేసింది.నూతన అసెంబ్లీ, హైకోర్టు భవనాల టెండర్ దక్కించుకున్న సంస్థలకు పనులు కేటాయించే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదముద్ర వేయనుంది. 5వ ఎస్ఐపీబీ సమావేశంలో ఆమోదించిన పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. దాదాపు 30,667 కోట్లు పెట్టుబడులు, 32,133 ఉద్యోగాలు వచ్చే ప్రతిపాదనలకు ఆమోదం తెలియజేయనున్నారు. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరకే భూకేటాయింపు చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపే అవకాశం ఉంది. ఎస్సీ వర్గీకరణ నివేదిక పైనా చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సాయంత్రం పర్సెప్షన్ ట్రాకింగ్?పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష చేయనున్నారు.

# నోవాటెల్‌లో సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం

సీఎం రేవంత్ రెడ్డి నోవాటెల్‌లో జరుగుతున్న కాంగ్రెస్ సీఎల్పీ సమావేశానికి వెళ్తున్న క్రమంలో



హోటల్ లిఫ్ట్‌లో సాంకేతిక సమస్య ఏర్పడింది. సీఎం అందులోనే ఉండటంతో అందరూ టెన్షన్ పడ్డారు. లిఫ్ట్ ఆగాల్సిన చోటుకంటే రెండు అడుగులు కిందకు దిగింది.ఓవర్ వెయిట్ కారణంతోనే : 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్‌లో 13 మంది ఎక్కడంతో సమస్య వచ్చినట్లు హోటల్ సిబ్బంది తెలిపారు. లిఫ్ట్ డోర్లు వేయకముందే 2 అడుగుల మేర కిందకు జారడంతో వెంటనే సీఎం సెక్యూరిటీ, హోటల్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. లిఫ్ట్ ఓపెన్ చేసి సీఎంను సెకండ్ ఫ్లోర్?కు పంపారు. తరువాత వేరే లిఫ్ట్?లో ముఖ్యమంత్రిని తరలించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

# మే 2కు వాయిదా పడిన మోదీ అమరావతి పర్యటన!

అమరావతి రీ స్టార్ట్ కోసం ప్రధానమంత్రి నరేంద్రమోదీని ఆహ్వానించిన ప్రభుత్వం ఆయన అపాయింట్‌మెంట్ కోసం ఎదురు చూస్తోంది. ఈ నెలలోనే ఇప్పటికే ఆ ప్రోగ్రాం పూర్తి చేయాల్సి ఉంది.ఎప్పటి నుంచో ఏర్పాట్లు కూడా చేస్తున్నారు. మోదీ చేత ఆ ప్రారంభం ఏదో చేయిస్తే పనులు .. రీస్టార్ట్ చేయవచ్చని అనుకుంటున్నారు. ఇప్పటికే దాదాపుగా నలభై వేల కోట్ల రూపాయలకుపైగా విలువైన పనుల్ని కాంట్రాక్టర్లకు ఇచ్చారు.అయితే మోదీ ఏపీకి రావాలంటే చాలా సమీకరణాలు ఉంటాయి. కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టుల ఓపెనింగ్, శంకుస్థాపనలు చూసుకోవాల్సి ఉంటుంది. అలాంటి కార్యక్రమాలను సమన్వయం చేసుకోవడానికి తేదీ వాయిదా పడుతూ వస్తోంది. ఇప్పటికి మే రెండో తేదీ ఖరారు అయినట్లుగా మంత్రి నారాయణ ప్రకటించారు. అయితే అది ఫైనలా కాదా అన్నది మాత్రం.. ముందు ముందు క్లారిటీ వస్తుంది.అమరావతిలో పనులు ప్రారంభించడానికి కాంట్రాక్టులు పొందిన సంస్థలు గ్రౌండ్ ప్రిపేర్ చేసుకుంటున్నాయి. కావాల్సిన మౌలిక సదుపాయాలను అమరావతికి తరలించుకుంటున్నాయి. భారీ యంత్రాలతో పనులు చేయనున్నారు. అలాగే మ్యాన్ పవర్ ను సమీకరించుకుంటున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మూడేళ్లలో కోర్ క్యాపిటల్ నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. మోదీ రీస్టార్ట్ చేసిన వెంటనే పనులు అధికారికంగా పరుగులు పెట్టనున్నాయి. అమరావతికి నిధుల సమస్యే లేదు.

# ఈ ఏడాది వానలే వానలు

భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం చల్లటి కబురు చెప్పింది. మన దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని పేర్కొంటూ అంచనాలను



విడుదల చేసింది. ఈదఫా మొత్తం వర్షాకాలం సీజన్‌లో 'ఎల్ నినో' తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మంగళవారం దిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. "జూన్ నుంచి సెప్టెంబరు వరకు నాలుగు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీర్ఘకాలిక వర్షపాత సగటు 87 సెంటీమీటర్లు. ఇందులో దాదాపు 105 శాతం మేర సగటు వర్షపాతం ఈసారి వానాకాలం సీజన్‌లో కురవొచ్చు" అని ఆయన తెలిపారు. "ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదు" అని మృత్యుంజయ్ మోహపాత్ర చెప్పారు.

**జూన్ వరకు వడగాలుల దడ :** ఇప్పటికే దేశంలోని చాలా ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వాటి వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నెల (ఏప్రిల్) నుంచి జూన్ వరకు వడగాలుల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ఐఎండీ నిపుణులు అంటున్నారు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్ గ్రిడ్‌ల పనితీరుకు ఆటంకం కలగొచ్చు. నీటి కొరత సమస్య ఏర్పడొచ్చు. భారత వ్యవసాయ రంగానికి వర్షపాతమే ప్రధాన ఆధారం.

**రైతన్నలకు పండుగ లాంటి వార్త :** నేటికీ భారత్‌లోని దాదాపు 42.3 శాతం మంది జనాభాకు ప్రధాన జీవనాధారం వ్యవసాయ రంగమే. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో 18.2 శాతం వాటా వ్యవసాయ రంగం నుంచే సమకూరుతోంది. దేశంలోని పంట సాగు భూముల్లో దాదాపు 52 శాతం వర్షాధార ప్రాంతాల్లోనే ఉన్నాయి. వర్షాలు కురిస్తే రిజర్వాయర్లు నిండుతాయి. వాటి నుంచే ప్రజలకు తాగునీటిని సప్లై చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు జలాలను పంపిణీ చేస్తారు. అందుకే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుంది అనేది రైతన్నలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద శుభవార్త. ఆందోళనకర అంశం ఏమిటంటే, మన దేశంలో ఏటా వర్షాకాలం(నాలుగు నెలల కాలం)లో వర్షాలు కురిసే రోజులు క్రమంగా తగ్గుతున్నాయి. ఇక ఇదే సమయంలో అతి తక్కువ రోజుల్లో అతిభారీ వర్షాలు కురిసే ఘటనలు పెరుగుతున్నాయి. ఫలితంగా వరద బీభత్సం ఏర్పడి ఎంతో నష్టం వాటిల్లుతోంది. వాతావరణ మార్పుల వల్లే ఈ వైపరీత్యాలు జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

# గీత దాటితే ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి



ప్రతిష్ఠను పెంచాలన్నారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.సన్నబియ్యం పథకం ఒక అద్భుతం : ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కొన్ని సమస్యలకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని సీఎం పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమని ఆనాడు రూ.2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండే పథకమని సీఎం వివరించారు. భూ భారతిని రైతులకు చేరవేయాలన్నారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆదర్శంగా నిలిచిందని క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులకే అందాలని దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.వారికి శాశ్వత పరిష్కారం చూపాం : కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించామన్న సీఎం విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని ఇది ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని వెల్లడించారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు.విష ప్రచారం చేస్తున్నారు : హెచ్‌సీయూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్?తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందని, ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీ, బీఆర్?ఎస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందని మనం ఎంత మంచి చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదన్నారు. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు.తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోంది : మీ నియోజకవర్గంలో ఏం కావాలో ఒక నివేదిక తయారు చేసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆ పనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. నిన్న మొన్నటి వరకు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారన్నారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి,బిక్కిరి అవుతున్నారని తెలిపారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు రాయబోతోందన్నారు.దేశంలో తెలంగాణ మోడల్?పై చర్చ జరుగుతోందని తెలిపారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్?ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయన్నారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సన్న బియ్యం మన

# తెలంగాణలో కొలువుల జాతర!

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో కీలకమైన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికావడంతో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల జారీకి తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. టీజీపీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక సంస్థల ద్వారా పోస్టులను భర్తీ చేయనుంది. ఈ నెలాఖరులోగా ఉద్యోగ ప్రకటనల జారీ ప్రక్రియను మొదలుపెట్టాలని సర్కారు యోచిస్తోంది. వివిధ విభాగాల్లో ఖాళీల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి, నియామకాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయనుంది. దాదాపు 20 వేల పోస్టులకు నియామక ప్రకటనలు(రిక్రూట్?మెంట్ నోటిఫికేషన్?) వెలువడే అవకాశాలున్నట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్న ప్రభుత్వ యంత్రాంగం : రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల భర్తీకి ఏటా క్యాలెండర్(జాబ్? క్యాలెండర్) ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 2024–25 ఏడాదికి ఉద్యోగ క్యాలెండర్?ను జారీ చేసింది. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా



సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు కొత్త నోటిఫికేషన్లు జారీ చేయబోమని సర్కారు స్పష్టం చేసింది. దీంతో గత ఏడాది సెప్టెంబరు నుంచి వెలువడాల్సిన ఉద్యోగ నియామక ప్రకటనలు నిలిచిపోయాయి. దీంతో జాబ్ క్యాలెండర్ ప్రక్రియ తాత్కాలికంగా ఆగిపోయింది. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నెల 14 నుంచి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. వర్గీకరణ పూర్తికావడంతో ప్రభుత్వం ఖాళీల గుర్తింపు ప్రక్రియను మొదలుపెట్టనుంది. రెండు, మూడు రోజుల్లో పలు విభాగాల అధికారులు సమావేశమై ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్నారు.కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేసే అవకాశం : కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలన్న లక్ష్యంతో సర్కారు ఉంది. ఆర్టీసీ, వైద్య విభాగాల పరిధిలోనే దాదాపు 10 వేల వరకు పోస్టులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిస్టులు కలిపి దాదాపు ఐదు వేల ఖాళీలు ఉన్నాయి. ఇంజినీరింగ్ విభాగాల్లోనూ 2–3 వేల వరకు ఖాళీలు ఉన్నట్లుగా సమాచారం. కొన్ని పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు కమిషన్‌కు చేరినట్లుగా తెలిసింది. మరో గ్రూప్–1 నోటిఫికేషన్ జారీకి పోస్టులను ప్రభుత్వం గుర్తిస్తోంది. గురుకుల, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భారీగా ఉన్నాయి. గత గురుకుల నియామక ప్రక్రియలో దాదాపు రెండు వేల వేల పోస్టులు బ్యాక్‌లాగ్‌గా మారాయి. గ్రూప్–4 స్థాయి ఉద్యోగాలతో పాటు పోలీసు విభాగంలోనూ భారీగా ఖాళీలున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు

# 'స్వయంప్రతిపత్తి' కోసం తమిళనాడు

మొదటిపేజీ తరువాయి

గవర్నర్ ఆర్ఎన్ రవితో విభేదాలు కొనసాగుతున్న నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. తమిళనాడు స్వయంప్రతిపత్తి కోసం చర్యలను సిఫార్సు చేయడానికి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. ఈ మేరకు సీఎం స్టాలిన్ అసెంబ్లీలో ప్రకటన చేశారు. రాష్ట్ర హక్కులను కేంద్రం క్రమంగా లాక్కుంటోందని ఆరోపించారు.సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలోని ఉన్నత స్థాయి కమిటీ రాష్ట్ర స్వయంప్రతిపత్తిని నిర్ధారిస్తుంది. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సంబంధాన్ని వివరంగా పరిశీలిస్తుంది. జనవరి 2026లో తన మధ్యంతర నివేదికను సమర్పిస్తుంది. ఈ కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎం. నాగనాథన్ సభ్యులుగా ఉంటారు. సిఫార్సులతో కూడిన తుది నివేదికను ఈ కమిటీ రెండేళ్లలో సమర్పించనున్నట్లు స్టాలిన్ తెలిపారు.

**'నీట్ పరీక్షను వ్యతిరేకిస్తుంటాం'**

రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మధ్య సంబంధాలను బలోపేతం చేయడానికి ఈ కమిటీ పరిశోధన చేసి సిఫార్సులు చేస్తుందని స్టాలిన్ పేర్కొన్నారు. అలాగే నీట్ పరీక్ష, త్రిభాషా విధానంపై కేంద్రం అనుసరిస్తున్న తీరుపై విమర్శలు గుప్పించారు. నీట్ కారణంగా చాలా మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. నీట్ పరీక్షను నిరంతరం వ్యతిరేకిస్తూనే ఉంటామని తెలిపారు.

**త్రిభాషా విధానంపై విమర్శలు**

త్రిభాషా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం తమపై హిందీని బలవంతంగా రుద్దడానికి ప్రయత్నిస్తోందని స్టాలిన్ ఆరోపించారు. తమిళనాడు సర్కార్ జాతీయ విద్యా విధానాన్ని తిరస్కరించినందున, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి రావాల్సిన రూ. 2500 కోట్లు నిధులను ఆపేసిందని విమర్శించారు. విద్యను ఉమ్మడి జాబితాకు మార్చడానికి అనుమతించే 42వ రాజ్యాంగ సవరణను రద్దు చేయాలని కోరారు. రాష్ట్ర జాబితాలో విద్య ఉండాలని డిమాండ్ చేశారు.



**గవర్నర్ వర్సెస్ తమిళనాడు సర్కార్**

బిల్లుల ఆమోదంపై గవర్నర్, తమిళనాడు ప్రభుత్వం మధ్య విభేదాలు ఏర్పడ్డాయి. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పుతో స్టాలిన్ సర్కార్?కు ఉపశమనం లభించింది. పెండింగులో పెట్టిన పది బిల్లులు గవర్నర్ ఆమోదం పొందినట్టే భావించాలని న్యాయస్థానం స్పష్టం చేసిన నేపథ్యంలో వాటికి చట్టబద్ధమైన హోదా కల్పిస్తూ ప్రభుత్వం గెజిట్ రిలీజ్ చేసింది. ఈ పరిణామాల వేళ రాష్ట్ర స్వయంప్రతిపత్తిపై సూచనలకు కమిటీని ఏర్పాటు చేస్తూ స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# జగన్ రెచ్చగొడుతున్నారు



మొదటిపేజీ తరువాయి

మరణం, వక్ఫ్ బోర్డు బిల్లు అంశాలతో 3 మతాలను రెచ్చకొడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ వైఖరి ఎలా ఉందో కళ్లముందు కనిపిస్తోందన్న సీఎం ఆ కుట్రలను సమర్థంగా తిప్పికొడుతూనే ప్రజల్ని చైతన్య పరచాలని మంత్రులకు చెప్పారు.అధికారుల అవినీతిపై తరచూ చర్చ జరుగుతుండటం సీఎం చంద్రబాబు కేబినెట్‌లో ప్రస్తావించారు. రాజకీయంగా అంతా బాగానే ఉన్నా అధికారుల స్థాయిలో ఈ తరహా చర్చలు సరికాదని స్పష్టం చేశారు. ఏ శాఖ పరిధిలోని మంత్రులు ఆ శాఖ అంశాలపై పూర్తి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యూరోక్రసీలో అవినీతిపై ఈ మధ్య ఎక్కువగా చర్చకు వచ్చిన విషయాన్ని ప్రస్తావించారు. ఎస్సీ వర్గీకరణపై ఆర్డినెన్స్ తీసుకురావాలని మంత్రివర్గం నిర్ణయించింది. మత్స్యకార భరోసా అమలుకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఎలాంటి గందరగోళం ఉండకూడదు: మనం తీసుకునే రాజకీయ నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం ఉండకూడదని మంత్రులకు సీఎం చంద్రబాబు సూచించారు. ప్రజలకు ఏది మంచో అదే నిర్ణయాన్ని మనం తీసుకుంటున్నామని వెల్లడించారు. వైఎస్సార్సీపీ వక్ఫ్ బోర్డ్ బిల్లు అంశంలో 3 రకాలుగా వ్యవహరించిందని తెలిపారు. పార్లమెంట్?లో ఒకలా, రాజ్యసభలో మరోలా, కోర్టులో మరోలా వ్యవహరించిందని ధ్వజమెత్తారు. వైఎస్సార్సీపీ నేతల రాజకీయ కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండకడుతూనే, మనం తీసుకున్న నిర్ణయాల్లో ఎలాంటి గందరగోళం లేకుండా చూసుకోవాలని మంత్రులకు స్పష్టం చేశారు.ఏపీని తొలిస్థానంలో నిలపడమే లక్ష్యం: అభివృద్ధిలో రాష్ట్రాన్ని దేశంలోనే తొలిస్థానంలో నిలపడమే లక్ష్యమన్న సీఎం చంద్రబాబు తాను ముఖ్యమంత్రిగా ప్రయాణం మొదలుపెట్టిన రోజులను గుర్తు చేసుకున్నారు. అప్పట్లో బెంగళూరు తొలిస్థానంలో ఉండగా హైదరబాద్‌ను రెండో స్థానానికి తీసుకొచ్చామని అన్నారు. అప్పట్లో తాము తీసుకున్న నిర్ణయాలు, అభివృద్ధి కార్యక్రమాల కారణంగానే నేడు హైదరాబాద్ అన్ని రంగాల్లో ముందుందని అన్నారు. వృద్ధి రేటులో ఇప్పుడు ఏపీ రెండోస్థానంలో ఉందని దీన్ని తొలిస్థానానికి తీసుకెళ్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

## మీరు జుట్టుకు ఏ హెయిర్ ఆయిల్‌ను వాడుతున్నారు..?

## జుట్టు స్థితిని బట్టి ఎలాంటి ఆయిల్‌ను వాడితే మంచిది..?

శిరోజాల సంరక్షణకు ప్రస్తుతం అందరూ ప్రాధాన్యతను ఇస్తున్నారు. స్త్రీలే కాదు పురుషులు కూడా



తమ కురులను అందంగా మార్చుకుంటున్నారు. అయితే అన్నీ బాగానే పాటిస్తుంటారు కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనే సరైన జాగ్రత్తలు తీసుకోరు. దీంతో జుట్టు సమస్యలను ఎదుర్కొంటూ ఉంటారు. అలాగే ఈ ఆయిల్ వల్ల చర్మం కూడా జిడ్డుగా మారుతుంది. ఇక కొందరు ఎప్పుడు పడితే అప్పుడే హెయిర్ ఆయిల్‌ను అప్లై చేస్తుంటారు. కానీ హెయిర్ ఆయిల్ విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. అప్పుడే శిరోజాలు ఆరోగ్యంగా ఉంటాయి. మన జుట్టుకు అన్ని ఆయిల్స్ సరిపోవు. ఎలాంటి హెయిర్ ఆయిల్ ఎవరికి మేలు చేస్తుంది.. అన్న వివరాలను తెలుసుకుని అప్పుడు ఆయిల్‌ను ఉపయోగించాలి. దీంతో మంచి ఫలితాలు రాబట్టవచ్చని బ్యూటిషియన్లు చెబుతున్నారు. ఇక ఎలాంటి ఆయిల్‌ను జుట్టుకు వాడితే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.

**కొబ్బరినూనె..**

సాధారణంగా కొబ్బరినూనెను అధిక శాతం మంది జుట్టుకు వాడుతుంటారు. ఇది జుట్టు కుదుళ్ల లోపలికి కూడా వెళ్లగలదు. దీంతో శిరోజాలకు పోషణ లభిస్తుంది. కొబ్బరినూనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. దీని వల్ల తలలో ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఇన్‌ఫెక్షన్ కారణంగా చుండ్రు సమస్యతో బాధపడేవారు కొబ్బరినూనెను వాడితే మంచి ఫలితం ఉంటుంది. ఈ నూనెలో మన జుట్టుకు అవసరం అయ్యే ఎసెన్షియల్ ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. అలాగే విటమిన్లు ఇ, కెలతోపాటు ఐరన్ కూడా లభిస్తుంది. ఇవన్నీ జుట్టుకు పోషణను అందిస్తాయి. కొబ్బరినూనెను జుట్టుకు వాడుతుంటే శిరోజాలు సుతి మెత్తగా మారుతాయి. శిరోజాల ఎదుగుదలకు కొబ్బరినూనె ఎంతో సహాయం చేస్తుంది.

**జొజొబా ఆయిల్..**

మార్కెట్‌లో మనకు జొజొబా ఆయిల్ కూడా లభిస్తుంది. జొజొబా అనే మొక్కకు చెందిన గింజల నుంచి ఈ నూనెను తీస్తారు. ఈ మొక్కలు అమెరికాలోని ఎడారుల్లో పెరుగుతాయి. ఈ విత్తనాలను డీర్ నట్స్‌అని కూడా పిలుస్తారు. అమెరికన్లు తమ జుట్టుకు ఎక్కువగా జొజొబా ఆయిల్‌ను ఉపయోగిస్తుంటారు. జుట్టు బాగా పొడిగా మారిన వారు, తరచూ తలంతా పొడిగా మారుతున్న వారు ఈ నూనెను వాడాలి. జిడ్డు చర్మం అయ్యే వారు ఈ నూనెను వాడకూడదు. ఇక శిరోజాల సంరక్షణకు ఆలివ్ ఆయిల్ కూడా ఎంతో మేలు చేస్తుంది. ఇది జుట్టును మంచి కండిషనింగ్‌లో ఉంచుతుంది. గ్రీకులు ఆలివ్ ఆయిల్‌ను అధికంగా ఉపయోగిస్తారు. జుట్టు బాగా పలుచగా ఉన్నవారు, జుట్టు బాగా రాలిపోతున్న వారు ఆలివ్ ఆయిల్‌ను వాడితే మేలు జరుగుతుంది. ఇది శిరోజాల పెరుగుదలకు కావల్సిన పోషణను అందిస్తుంది.

**ఆముదం..**

మన పెద్దలు ఎంతో పూర్వం కాలం నుంచి ఆముదాన్ని జుట్టుకు ఉపయోగిస్తున్నారు. దీని వాసన కారణంగా చాలా మంది దీన్ని జుట్టుకు ఉపయోగించరు. కానీ దీన్ని తలకు మర్దనా చేసి 2 గంటల పాటు ఉండి తలస్నానం చేయాలి. ఇలా తరచూ చేస్తుంటే శిరోజాలు నల్లగా మారుతాయి. జుట్టు ఒత్తుగా పెరిగి దృఢంగా ఉంటుంది. ఆముదంతో ఇలా మసాజ్ చేస్తుంటే తలపై ఉండే ఇన్‌ఫెక్షన్లు కూడా తగ్గుతాయి. ఆముదం జుట్టుకు పెట్టడం ఇష్టం లేని వారు ఇలా మసాజ్ చేస్తే చాలు. ఎంతో ప్రయోజనం పొందవచ్చు. అలాగే బాదం నూనె కూడా జుట్టుకు ఎంతో మేలు చేస్తుంది. ఇది జిడ్డు లేని నూనె. జిడ్డు చర్మం ఉన్నవారు ఈ నూనెను తలకు వాడాలి. ఇది జుట్టుకు అవసరం అయిన పోషకాలను అందిస్తుంది. ఈ ఆయిల్‌ల ఓలిక్ యాసిడ్, లినోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి శిరోజాలను సంరక్షిస్తాయి. జుట్టును ఇన్‌ఫెక్షన్ నుంచి రక్షిస్తాయి. ఇలా జుట్టు రకం, చర్మాన్ని బట్టి ఎవరికి తగిన హెయిర్ ఆయిల్‌ను వారు వాడితే అన్ని రకాలుగా ప్రయోజనాలను పొందవచ్చు.

# క్షయను జయిద్దాం

క్షయ అనుక్షణం భయపెట్టించే అంటువ్యాధి. నాలుగు వేల సంవత్సరాలుగా మానవ మనుగడను శాసిస్తున్న మహమ్మారి. భూమ్మీద క్షయ వ్యాధిగ్రస్తులు అధికంగా ఉన్నది భారతదేశంలోనే. ప్రపంచవ్యాప్తంగా సుమారు కోటి ఎనభై లక్షల మంది టీబీతో బాధపడుతుండగా, అందులో నాలుగో వంతు మనదేశంలోనే ఉండటం ఆందోళనకరం. ప్రతి మూడు నిమిషాలకు ఒక రోగి క్షయతో మరణిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. ఈ దుస్థితికి కారణం ఈ వ్యాధి గురించి ప్రజల్లో అవగాహన లేకపోవడం. నిర్లక్ష్యం. క్షయ ప్రధానంగా ఊపిరితిత్తులకు సోకినప్పటికీ, ఇతర అవయవాలకు కూడా ప్రమాదం పొంచి ఉంటుంది. కాబట్టి, రోగులను దీర్ఘకాలం పాటు పీడించే ఈ ప్రాణాంతకమైన వ్యాధి పూర్వాపరాలను తెలుసుకోవడం తప్పనిసరి. మనదేశంలో రోజుకు ఎంతోమంది క్షయతో మరణిస్తున్నట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ ముఖ్యంగా హెచ్ఐవీ, క్యాన్సర్ రోగులు, ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడే రోగులు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఇలా ఉంటే 1882 మార్చి 24న క్షయవ్యాధికి కారణమయ్యే సూక్ష్మజీవిని జర్మనీ శాస్త్రజ్ఞుడు రాబర్ట్ కోచ్ కనుక్కొన్నాడు. వ్యాధి నివారణకు శ్రీకారం చుట్టాడు. దీనికి గుర్తుగా వందేండ్ల తర్వాత నుంచి ఏటా మార్చి 24ను ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినంగా జరుపుకొంటున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యాధి గురించి అవగాహన చేసుకుందాం.

**ఎలా వస్తుంది?**

ఈ వ్యాధి 'మైకోబ్యాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్' అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. దీన్ని ట్యూబర్‌క్యులోసిస్ (టీబీ) అని కూడా పిలుస్తారు. ఈ వ్యాధిగ్రస్తులు మాట్లాడినప్పుడు, దగ్గినప్పుడు, తుమ్మినప్పుడు, ఉమ్మివేసిన సందర్భాల్లో గాలిలోకి విడుదల అయ్యే తుంపర్ల వల్ల చుట్టుపక్కల వారికి క్షయ సోకుతుంది. ఈ వ్యాధి రెండు రకాలు. మొదటిది ఊపిరితిత్తుల క్షయ, రెండోది ఇతర అవయవాల క్షయ. ఒకరి నుంచి మరొకరికి వ్యాపించేది ఊపిరితిత్తుల క్షయ.

**వ్యాధి లక్షణాలు**

2 వారాలు లేదా అంతకంటే ఎక్కువ రోజులు దగ్గు రావడం.
సాయంత్రం, రాత్రి సమయాల్లో జ్వరం, చెమటలు పట్టడం.
అవాంఛనీయంగా బరువు తగ్గడం.
ఆకలి మందగించడం.
ఆయాసం, నీరసించిపోవడం.
దగ్గుతోపాటు తెమడలో రక్తం పడటం.
ఎలా నిర్ధారిస్తారు?

తెమడ పరీక్ష ద్వారా వ్యాధిని గుర్తిస్తారు. ప్రత్యేక సందర్భాల్లో డీఎన్ఏ పరీక్ష ద్వారా కూడా బ్యాక్టీరియాను గుర్తిస్తారు.

**నివారణ సాధ్యమేనా?**


క్షయను వందశాతం నివారించవచ్చు. అయితే, వ్యాధిని సకాలంలో గుర్తిస్తేనే ఇది సాధ్యమవుతుంది. ఈ దిశగా ముందుగా క్షయ వ్యాధిపై ప్రజల్లో పూర్తి అవగాహన ఉండాలి. వ్యాధి లక్షణాలు కనిపించగానే, లేదంటే రెండు వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు ఉంటే వెంటనే వైద్యులను సంప్రందించి క్షయ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలి. వ్యాధి ఉన్నట్టు తేలితే వెంటనే మందులు వాడటం మొదలుపెట్టాలి. వైద్యులు సూచించిన మందులను రోగి తు.చ. తప్పకుండా ఆరు నెలలు వాడితే వ్యాధి పూర్తిగా నయమవుతుంది. కానీ, కొంతమంది దగ్గు, జ్వరం తగ్గగానే నెల రోజుల్లోనే మందులు మానేస్తుంటారు. ఇది చాలా ప్రమాదకరం. దీనివల్ల రెండో రకం క్షయ, అంటే మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ ఎండీఆర్ టీబీ వస్తుంది. దీని చికిత్స కాలం 9 నెలల నుంచి ఏడాది కాలం దాక ఉంటుంది. ఈ రకం క్షయకు చికిత్స వ్యయం కూడా ఎక్కువే. పైగా దుష్ప్రభావాలూ అధికంగా ఉంటాయి. ఈ దశలో కూడా మందులు వాడటం నిర్లక్ష్యం చేస్తే వ్యాధి మరింత ముదురుతుంది. ఎక్స్‌టెన్సివ్‌లీ డ్రగ్ రెసిస్టెంట్ ఎక్స్‌డీఆర్ టీబీగా రూపాంతరం చెందుతుంది. ఈ దశలో చికిత్స అందించినా పెద్దగా ప్రయోజనం ఉండదు! ఈ మధ్యకాలంలో ఎండీఆర్, ఎక్స్‌డీఆర్ కేసుల సంఖ్య పెరుగుతుండటం బాధాకరం. కాబట్టి, క్షయ గురించి అవగాహన కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్తృత ప్రచారం, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. ప్రజలు కూడా క్షయ పట్ల అప్రమత్తంగా ఉండాలి. దేశంలో 40 శాతం కన్నా ఎక్కువ మంది వరకు టీబీ ఇన్ఫెక్షన్‌కు లోనైన వాళ్లు ఉంటారు. అయితే, ఇన్ఫెక్షన్‌కు గురైన వాళ్లందరికీ క్షయ రాదు. వాళ్లలో రోగ నిరోధక శక్తి తగ్గడం, తగిన పోషకాహారం తీసుకోని సందర్భంలో ఇన్ఫెక్షన్ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. హ్యూమన్ ఇమ్యూనో వైరస్ (హెచ్ఐవీ), క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధి బాధితుల్లో టీబీ వచ్చే అవకాశాలు అధికంగా ఉంటాయి. సకాలంలో వ్యాధిని నిర్ధారించి, కచ్చితమైన మోతాదులో, పూర్తికాలం మందులు వాడితే టీబీని 6 నెలల్లో వంద శాతం నివారించవచ్చు.

**డ్రగ్ రెసిస్టెంట్ కేసులకూ మందులు**


డ్రగ్ రెసిస్టెంట్ కేసులకు అంటే మందులు వాడిన తర్వాత, వివిధ కారణాల వల్ల రెండోసారి టీబీ బారినపడిన రోగులకు ప్రస్తుతం మంచి మందులు అందుబాటులో ఉన్నాయి. గతంలో డ్రగ్ రెసిస్టెంట్ కేసుల్లో కేవలం 30 శాతం మాత్రమే ఫలితాలు ఉండేవి. ఇప్పుడు 60 నుంచి 65 శాతం వరకు ఫలితాలు కనిపిస్తున్నాయి.




# వంతారా ఎంతో వింతేరా..!















చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు. అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'! అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు. అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%%అని అడిగింది తల్లి. 'అవునమ్మా నేను దాన్ని బాగా చూసుకుంటాను' అని చెప్పాడా పిల్లవాడు. అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి. మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది' అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్ అడవి చుక్క అని అర్థం! వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలు భారత్ సహా ప్రపంచంలోని విభిన్న ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి. అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్ లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది. క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ. వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి. ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి. కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్, వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా. వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూ లను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. 'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!

# కలుపు మొక్కనెలా కలుపుకొని సాగడం?




'మన శత్రువులు వేర్వేరు రూపాలను తీసుకొని ఉండవచ్చు, కానీ మనం మారలేదు. మన పోరాటాలు మారలేదు. అదే డీఎంకే' అని కలైవానర్ అరంగంలో 2024, అక్టోబర్ 5న ఆ పార్టీ ఎంపీ తిరుచ్చి శివ రాసిన ఐదు పుస్తకాలను ఆవిష్కరించిన సందర్భంగా తమిళనాడు రాష్ట్ర ముఖ్యమంత్రి స్టాలిన్ సందేశమిచ్చారు. ప్రఖ్యాత వర్ధమాన సినీ నటుడు, ప్రగతిశీల వాది అయిన ప్రకాశ్‌రాజ్ కూడా పాల్గొన్న ఆ సమావేశంలోనే చరిత్రను మార్చడానికి, పుకార్లను వ్యాప్తి చేయడానికి, అసత్యాల ఆయువు పెంచడానికి రాజకీయ శత్రువులు నిరంతరం చేసే ప్రయత్నాలను ఓడించడానికి సత్యాలను ఎప్పటికప్పుడు ప్రజల్లో ఉంచడమే పరిష్కారమని కూడా అన్నారు. నిజమే, సాంఘిక దురాచారాలు, ఆత్మగౌరవం, తమిళ అస్తిత్వం అంశాలపై ఎటువైపు నుంచి దాడి ఎదురైనా, ఏ శక్తులతో తలపడాల్సిన సందర్భం ఎదురైనా డీఎంకే నిర్మాతలైన అన్నాదురై నుంచి కరుణానిధి వరకు పెరియార్ మార్గాన్ని మదిలో ఉంచుకునే జనాన్ని నడిపించారు. జస్టిస్ పార్టీ, ద్రవిడార్ కళగం అనుభవాల నుంచి తమిళనాడు రాష్ట్ర రాజకీయ అస్తిత్వం కోసం ద్రవిడ మున్నేట్ర కళగం చాలా స్పష్టమైన కార్యాచరణనే సుదీర్ఘకాలం ఆచరణాత్మకంగా నమ్ముకున్నది. దానివల్లనే ఒక ప్రాంతీయ పార్టీ ఏడున్నర దశాబ్దాల పాటు క్రియాశీలకంగా మనుగడ సాగించడమే కాదు రాష్ట్ర, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేకమైన అధ్యాయాన్ని సంపాదించగలిగింది. అయితే తాజాగా స్టాలిన్ నేతృత్వంలో ఆ పార్టీ ప్రారంభించిన డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటంలో దక్షిణాది రాష్ట్రాల హక్కుల నినాదంతో పాటు ఎన్నికల రాజకీయాల్లో తమిళ ఏజెండాను భావోద్వేగ అంశంగా నిలబెట్టి, రాజకీయ విరోధులను నిలువరించాలనే డీఎంకే సహజమైన ఎత్తుగడ కూడా ఇమిడి ఉన్నదనేది ఎవరూ కాదనలేని వాస్తవం. అయితే ఆ పార్టీ ఎత్తుకున్న డీలిమిటేషన్ వ్యతిరేక పోరాటాన్ని, త్రిభాషా విధానానికి నిరసనగా వినిపిస్తున్న వాదనను యూజీసీ ప్రతిపాదనల వెనుక రాష్ట్రాల హక్కుల హననం వైఖరిని తేటతెల్లం చేయడాన్ని సమాఖ్య విధానాన్ని, రాజ్యాంగస్ఫూర్తిని విశ్వసించే వారెవరైనా సమర్థించి తీరవలసిందే.

అయితే, తమిళనాడు ప్రయోజనాలకు, ఆత్మ గౌరవానికి స్వాతంత్ర్యానికి పూర్వం, అనంతరం బలమైన విరోధిగా నిలబడిన కాంగ్రెస్ పార్టీని కూడా తాజాగా ప్రతిపాదిస్తున్న పోరాట జట్టులో కలుపుకొని సాగాలనే అంశంపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తం కాకుండా ఉండలేవు. ఆనాటి మద్రాస్ ప్రెసిడెన్సీలోని అన్యాయమైన విధానాల నుంచి ఇండిపెండెంట్ ఇండియాలో సుదీర్ఘకాలం తమిళనాడు రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న దుఃఖపూరితమైన అనుభవాలకంటే ఎన్నో రెట్ల ఎక్కువ వేదనను తెలంగాణ రాష్ట్రం అనుభవించిందన్నది చరిత్ర చెప్పున్న సత్యం. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో తమిళనాడులో అమలవుతున్న రిజర్వేషన్లు చెల్లనేరవని న్యాయస్థానాలు తప్పుపట్టడంపైనే పెరియార్ నిప్పుల వర్షం కురిపించారు. కాంగ్రెస్ పార్టీ వైఖరి ఇప్పటికైనా మారిందా అంటే వెయ్యి జీవులను మింగిన రాబందు, మళ్లీ అవకాశం కోసం ఆవు మొహం పెట్టుకొని తిరుగుతున్న విధంగానే ఉన్నది. అందుకే మొన్నటికి మొన్న ఇండియా కూటమిలోనే ఉన్న ఢిల్లీ రాష్ట్ర హక్కుల కోసం పోరాడుతున్న ఆమ్ ఆద్మీ పార్టీని ఓడించేందుకు పావులు కదిపి, బీజేపీ గెలుపునకు సహకరించింది. ఈ కుట్రను స్వయంగా రేవంత్ రెడ్డే బయటపెట్టాడు. ఢిల్లీ ఎన్నికల ఫలితాల అనంతరం కేజ్రీవాల్ పార్టీ ఓటమికి వ్యూహాలు పన్నిందే కాంగ్రెస్ పార్టీ అని బీరాలు పలికాడు. సిరా రాతలు ఆరకమునుపే దేశ రాజ్యాంగా న్ని బ్రాహ్మణ డాక్యుమెంట్‌గా వర్ణించి, ప్రత్యేక ద్రవిడనాడు దేశమే కావాలంటూ వేర్పాటు ఉద్యమాన్ని రగిలించాడు. దాంతో మొదటి ప్రధాని నెహ్రూ రాజీకి వొచ్చేలా, తొలి రాజ్యాంగ సవరణ జరిగేలా చేసి, స్వతంత్ర దేశంతో అడుగులు కలపడంలోనే హక్కుల పట్ల రాజీలేనితనాన్ని తమిళజాతి చూపించగలిగింది. అదే స్ఫూర్తితో 1949లో మొదలైన డీఎంకే, కాంగ్రెస్ పార్టీ అన్యాయమైన రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతూ, ఎట్టకేలకు 1967 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఓడించి అధికారం హస్తగతం చేసుకున్న తొలి ప్రాంతీయ పార్టీగా చరిత్రలో నిలిచింది. ఇలా చాలా స్పష్టాతి స్పష్టంగా తొలి నాటనే తమ రాష్ట్ర ఆత్మగౌరవానికి రాజకీయ శత్రువు కాంగ్రెస్ పార్టీనే అనే కీలక అంశాన్ని సైద్ధాంతికంగా ద్రవిడియన్ భావజాలంలో మిళితం చేసి ప్రజలందరి హృదయాల్లో నాటగలిగింది. అయితే, 2014 నాటికే పూర్తిగా తమిళనాట కాంగ్రెస్ పార్టీని రాజకీయంగా నిర్వీర్యం చేసి, డీఎంకే ఆశ్రిత సంస్థగా లొంగదీసుకోగలిగింది. అయితే డీఎంకే మూల సిద్ధాంతకర్తలైన పెరియార్, అన్నాదురై విశ్వసించిన ప్రజాస్వామ్యం, సామాజిక సమానత్వం, రాష్ట్రాల ఆత్మ గౌరవం తదితర మౌలికమైన రాజ్యాంగ అంశాల పట్ల అధికారంలో ఉన్న రాష్ట్రాలలో ఒక తీరున, విపక్షంలో ఉన్న రాష్ట్రాల్లో మరో తీరున అపరిచితుడు సినిమాలో వలె భిన్న మోహాలతో ప్రవర్తిస్తున్న కాంగ్రెస్ పార్టీని కూడా రాష్ట్రాల హక్కుల సాధన పోరులో కలుపుకొని సాగాలనుకోవడంపై ఏకాభిప్రాయానికి రావడం కష్టం. కాంగ్రెస్ అనే కలుపు మొక్కను కూటమిలో పెట్టుకొని రాష్ట్రాల హక్కుల ఉద్యమాన్ని ప్రాంతీయ రాజకీయశక్తులు కొనసాగించడం ఏమిటనే ఆందోళన వ్యక్తమౌతున్నది. రాజ్యాంగానికి తూట్లు పొడవడంలో, సమాఖ్య స్ఫూర్తికి కళంకం తేవడంలో, కాంగ్రెసేతర గవర్నమెంట్‌లను కూలదోయడంలో, అంతెందుకు బడుగు వర్గాలకు అవకాశాలను దూరం చేయడంలో హస్తం పార్టీ అతి పెద్ద పాపాలపుట్టనే కదా? నంబూద్రిపాద్ నుంచి ఎన్టీఆర్ దాకా దక్షిణ భారతదేశంలో కాంగ్రెసేతర ప్రభుత్వాలను కూల్చివేసిందే కాంగ్రెస్ పార్టీ. డీలిమిటేషన్‌తో పాటు హిందీ భాష, యూజీసీ నిబంధనల వివాదంలో తొలి అడుగు వేసిందే కాంగ్రెస్ పార్టీ కేంద్ర సర్కార్లు. 1937లోనే నాటి మద్రాస్ ప్రెసిడెన్సీలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ హిందీని బలవంతంగా రుద్దే ప్రయత్నం చేస్తే, మూడేండ్ల పాటు ఉధృతంగా వ్యతిరేక పోరాటం నడిచింది. దానివల్లనే హిందీ, ఇంగ్లీష్‌లను అధికార భాషలుగా గుర్తించారు. మళ్లీ 15 ఏండ్ల తర్వాత హిందీని ఇదే కాంగ్రెస్ పార్టీ సర్కార్ జాతీయ అధికార భాషగా ప్రకటించే ప్రయత్నం చేసింది. అయితే తమిళనాడు వ్యతిరేకతకు జడిసి 1963 అధికార భాషా చట్టంలో హిందీతో పాటు ఇంగ్లీష్ ను చేర్చారు. అలాగే, 2009, 2011లో రాష్ట్రాల విద్యాహక్కులు హరించే ప్రయత్నం కాంగ్రెస్ చేసిం ది. పశ్చిమబెంగాల్, తమిళనాడు నిరసించడంవల్లనే వెనక్కి తగ్గారు. ఇలాంటి ధోరణిలో బీజేపీ, కాంగ్రెస్ దొందూ దొందే. అంతెందుకు రిజర్వేషన్ల కోసమే ప్రత్యేక ద్రవిడనాడు పోరాటం చేసిన తమిళనాడు రాష్ట్ర మేధావులు, నేతలకు.. ప్రత్యేక దేశం గా, అనంతరం ప్రత్యేక రాష్ట్రంగా వర్ధిల్లిన తెలంగాణపై కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎలా దాడి చేసి, ఐదున్నర దశాబ్దాలు ఎలా అడుగడుగునా వంచించిందో చరిత్ర సాక్షిగా తెలియకుండా ఉండదు. తమిళనాడు కంటే తెలంగాణ, డీఎంకే కంటే బీఆర్ఎస్ ఎన్నో రెట్లు ఎక్కువ నిర్బంధాన్ని, నష్టాన్ని, కష్టాలను కాంగ్రెస్, బీజేపీల వల్ల అనుభవించాయి. ఎంతో వైవిధ్యమైన ఉన్నతమైన చరిత్రనూ, త్యాగాలనూ తెలంగాణ ప్రజలు పండించారు. కానీ, తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నామినేటెడ్ నుంచి మంత్రివర్గ విస్తరణ వరకు, ప్రతి పైసా ఖర్చుపెట్టడం కోసం 37 సార్లు ఢిల్లీ వెళ్లి, గాంధీల అనుమతి తీసుకునే పరిస్థి తి ఏర్పడింది. ఇది త్యాగాల తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలు బలితీసుకోవడం కాదా? ఇలా ఇంకా మారని, మళ్లీ కేంద్రంలో అధికారంలోకి వస్తే ప్రాంతీయ రాజకీయ శక్తులను వేటాడుతామని కేజ్రీవాల్ ఉదాహరణతో తేటతెల్లం చేస్తున్న కాంగ్రెస్‌ను కలుపుకొని సాగడం వల్ల ప్రాం తీయ పార్టీలకు, రాష్ట్రాలకు ముప్పే. బీఆర్ఎస్, డీఎంకే తదితర పార్టీల పుట్టుక, సుదీర్ఘ పోరాటం, త్యాగాల వెనుక ప్రాంతీయ ఆకాంక్షలున్నాయి. కాబట్టి డీఎంకే తాజా పోరాట ఎజెండాలో ఎంత న్యాయమున్నదో, జట్టులో కపట కాంగ్రెస్‌ను కలుపుకొనిపోవడంలో అంతే నష్టమున్నది. పైగా అధికారంలో ఉన్నంత మాత్రాన తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లాంటి ఢిల్లీ దళారీ పాలకుల నేతృత్వంలో రాష్ట్రాల హక్కుల సాధన పోరు రెండో సమావేశం జరపాలని నిర్ణయించడం ప్రజాస్వామ్యవాదులకు ఎబ్బెట్టుగా అనిపిస్తున్నది. డీఎంకే, బీఆర్ఎస్ తలపెట్టిన పోరాటాన్ని, కాంగ్రెస్ కలుపుమొక్కను

సంపాదకీయం

# భారతీయ సమాజం తిరోగమిస్తున్నదా?

భూస్వామ్య, పితృస్వామిక వ్యవస్థకు మూలాధారమైన తిరోగామి హిందూత్వ విధానంపై ఆధారపడిన సమాజంలో నేడు మనమున్నాం. ఆ వ్యవస్థకు గుర్తులుగా ఉన్న అన్నిరకాల రుగ్మతలను, వివక్షలను, అసమానతలను పాలకవర్గాలు తమ రాజకీయ ప్రయోజనాలకు, ఆర్థిక దోపిడీకి వాడుకుంటున్నాయి. ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ మన దేశంలోనే ఉన్నది. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో పురోభివృద్ధి సాధించినప్పటికీ సాటి మనిషిని, మనిషిలాగా చూడలేని దుర్మార్గపు స్థితి నేటికీ కొనసాగడం అమానుషం. కులం, మతం, ప్రాంతం, లింగ బేధం లాంటి సామాజిక రుగ్మతలు మన దేశంలో ప్రజల్ని, కార్మిక వర్గాన్ని ఐక్యం కానివ్వకుండా దారికడ్డంగా, ముండ్ల కంచెలా ఉన్నాయి. దోపిడీ వర్గాల ప్రయోజనాల కోసం పాలక వర్గాలు కార్మికవర్గంలో సున్నితమైన ఈ అంశాలను ముందుకు తెస్తున్నారు. దాంతో కార్మికవర్గ ఐక్యతను విచ్ఛిన్నం చేసి దోపిడీ వర్గాలు తమ ప్రయోజనాలను కాపాడుకుంటున్నాయి. సమాజంలో అన్నిరకాల దోపిడీ, అణచివేత, వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి వీటి నుండి శ్రామిక వర్గాన్ని విముక్తి చేసి, పెట్టుబడిదారీ సమాజానికి ప్రత్యామ్నాయంగా కార్మికవర్గ రాజ్యాన్ని స్థాపించాలనే లక్ష్యంతో సీఐటీయూ తన ఆవిర్భావం నుంచి పని చేస్తున్నది. సామాజిక అణచివేత, వివక్ష, దోపిడీలకు వ్యతిరేకంగా సమరశీల పోరాటాలతో శ్రామికవర్గ ఐక్యత కోసం కృషి చేస్తున్నది. రాష్ట్రంలో నేటికీ పరిశ్రమల్లో, విద్యాలయాల్లో, పని ప్రదేశాల్లో చాపకింద నీరులా కులవివక్ష కొనసాగుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీ ఉద్యోగులూ వివక్ష, దాడులకు గురవుతూనే ఉన్నారు. సమాజంలో ఉన్న వివక్ష, సహచర ఉద్యోగులు, కార్మికులు పాటిస్తున్న వివక్ష ఈ రెండింటినీ వారు అనుభవించాల్సి వస్తున్నది. ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలులో జరుగుతున్న లోపం వల్ల పదోన్నతులు దక్కడం లేదు. దళిత ఉద్యోగుల ఎడల రిజర్వేషన్ కేటగిరీ అంటూ చిన్నచూపు చూస్తున్నారు. డ్యూటీ చేస్తున్న పని ప్రదేశాలు మధ్యాహ్నం లంచ్ చేసే దగ్గర కూడా వివక్ష కొనసాగుతున్నది. ప్రత్యేకంగా కార్మికుడి సామర్థ్యం, హోదా నుండి కాకుండా వారి కులం ఆధారంగా గౌరవిస్తున్న అమానుష స్థితి ఉంది. 77 సంఎలు స్వాతంత్ర్యానంతరం కూడా పట్టణ ప్రాంతాల్లో దళిత ఉద్యోగ, కార్మికులకు ఇండ్లు అద్దెకు ఇవ్వకపోవడం శోచనీయం. దళితులకు గుడి ప్రవేశం లేని గ్రామాలు, దళితులకు క్షవరం చేయని స్థితి, దసరా పండుగ సందర్భంగా దళితులను జమ్మి ఆకు తెంప నీయకపోవడం, బతుకమ్మ ఆడనీయని ప్రాంతాలు, హోటళ్లలో రెండు గ్లాసుల పద్ధతి, రచ్చబండపై వీరిని కూర్చోనీయకపోవడం, పాఠశాలల్లో దళితులు మధ్యాహ్న భోజనం వంట చేస్తే అగ్రవర్ణ విద్యార్థులు తినకపోవడం లాంటి ఘటనలు జరుగుతున్నాయి. కుల వివక్ష, అంటరానితనం, కుల దురహంకార హత్యలు, సాంఘిక బహిష్కరణలు నిత్యకృత్యం. తెలంగాణ రాష్ట్రంలో దళితులపై 128 కులదురంహకార హత్యలు జరిగాయి. భువనగిరిలో అంబోజీ నరేష్‌ను హతమార్చారు. మంథనిలో మధుకర్‌ను కుల దురహంకారంతో అమానుషంగా అంతమొందించారు. నిజామాబాద్ జిల్లా కోటగిరిలో ఉపాధ్యాయుడు మల్లిఖార్జున్‌పై దాడి చేసి ఊరేగించి అవమానపర్చారు. తుక్కుగూడ దళిత హెడ్‌మాస్టర్ రాములుపై మతోన్మాదులు రెచ్చిపోయి దాడి చేసి అయ్యప్ప మాల వేసుకున్న విద్యార్థి కాళ్లు మొక్కించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మతపరమైన దాడులు, విద్వేషపు అల్లర్లు కోకొల్లలు. వేల సంవత్సరాల నాటి బూజు పట్టిన మనువాద సిద్ధాంతాన్ని కేంద్ర బీజేపీ ప్రభుత్వం అమలు చేయాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. దేశ భక్తి ముసుగులో మతం పేరుతో శ్రామిక ప్రజలు, కార్మికుల్లో చిచ్చు పెడుతున్నది. దళితులు, గిరిజనులు, మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నది. రాజ్యాంగ స్ఫూర్తిని భగం చేస్తున్నది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తే అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని మారుస్తామని బీజేపీ అగ్ర నాయకత్వమే బహిరంగంగా ప్రకటించింది. అంబేద్కర్ అధ్యక్షతన భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసే సమయంలోనే బీజేపీ మాతృసంస్థ అయిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) రాజ్యాంగం, అంబేద్కర్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేసింది. వారు అత్యంత ప్రామాణికంగా భావించే మనుస్మృతికి భారత రాజ్యాంగంలో స్థానం లేకుండా పోయిందని స్వయంగా గోల్వాల్కర్ తమ 'ఆర్గనైజర్' పత్రికలో పలు వ్యాసాలు రాశారు. మన దేశానికి ప్రస్తుత రాజ్యాంగం పనికిరాదన్నారు. ఇప్పుడు ఆరెస్సెస్ కనుసన్నల్లో పాలన చేస్తున్న బీజేపీ అదును చూసి రాజ్యాంగంపై దాడి చేస్తున్నది. ఈ ప్రమాదాలను కార్మికవర్గం ప్రతిఘటించాలి! రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి!! భారత రాజ్యాంగం ఆర్టికల్-14, 16, 19 (1) (సి), 23, 24, 38, 41ల ద్వారా కార్మిక హక్కులకు అత్యంత ప్రాధాన్యత కల్పించింది. కార్మికుల సంక్షేమం, హక్కులు, బాధ్యతలు రాజ్యాంగంలో పొందుపర్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో ప్రభుత్వరంగ సంస్థలను ఆధునిక దేవాలయాలతో పోల్చింది నాయకగణం. కానీ నేడు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి వాటిని సమాధి చేస్తున్నది. ప్రభుత్వరంగ సంస్థలను ప్రయివేటీకరించడం, మూసివేయడం, వాటి ఆస్తులను నేషనల్ మానిటైజేషన్ పైప్‌లైన్ ద్వారా తెగనమ్మడం, ప్రభుత్వ శాఖలు, సంస్థల్లో ఉద్యోగ నియామకాలు చేపట్టకపోవడం, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేయకపోవడం వంటి నిర్ణయాల వల్ల దళిత, గిరిజన, బలహీన, పీడిత వర్గాలకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను నీరుగారుస్తున్నది. పేదలకు రాజ్యాంగం కల్పించిన అన్ని హక్కులను కాలరాస్తున్నది. రిజర్వేషన్లకు పాతరేస్తున్నది. ఆర్టికల్-14కు విరుద్ధంగా వ్యవహరిస్తున్నది. చట్టం ముందు అందరూ సమానమేననే భావనలకు తిలోదాకాలిచ్చింది. 29 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చి కార్మిక హక్కులను హరించచూస్తున్నది. యూనియన్ ఏర్పాటు చేసుకునే హక్కు, సంఘటిత శక్తి, బేరసారాల హక్కులపై దాడి చేస్తూ కార్పొరేట్ల లాభాలకు కార్మికవర్గాన్ని బలి చేస్తున్నది. ఓ వైపు నయా ఉదారవాద ఆర్థిక విధానాలు, మరోవైపు మనువాద మతోన్మాద విధానాలను ఏకకాలంలో అమలు చేస్తూ సామాజిక న్యాయానికి తూట్లు పొడుస్తున్నది. జాతీయోద్యమ కాలంలోనూ, స్వాతంత్ర్యానంతర కాలంలోనూ భారతదేశంలో కొనసాగుతున్న కుల వివక్ష, అంటరానితనం, అణచివేత, మూఢనమ్మకాలు, స్త్రీల హక్కులు, ఆర్థిక, సామాజిక దోపిడీ, పీడనల నుండి విముక్తి కోసం దళితులు, గిరిజనులు, మహిళలు, మైనార్టీలతో పాటు వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఎందరో మహనీయులు అశేష త్యాగాలు చేశారు. వారు నమ్మిన సిద్ధాంతం కోసం జీవితాంతం పోరాడారు. వారి పోరాటాలు, త్యాగాలు, వారు చేసిన కృషి ఫలితంగానే, నేడు ఆయా తరగతులకు కొన్ని హక్కులు, చట్టాలు, సౌకర్యాలు లభించాయి. ప్రజలను వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక రంగాల్లో అనేక విప్లవాత్మక మార్పులు సంభవించాయి. ఆ మహనీయులను స్మరించుకోవడానికి ప్రతి ఏడాది ఏప్రిల్ నెల ఓ ప్రత్యేకత చాటుతున్నది. అంటరానితనం, అణచివేత, దోపిడీలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప సంఘ సంస్కర్తలు, సామాజికవేత్తలు, విప్లవకారులు, దోపిడీ రహిత సమసమాజ స్థాపనను కాంక్షించే కార్మికోద్యమ నేతల వర్ధంతులు, జయంతులు వరుసగా ఈ నెలలోనే రావడం విశేషం. అన్నిరకాల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి జీవితాంతం సమసమాజ స్థాపన లక్ష్యానికి కట్టుబడిన కార్మికోద్యమ నేత బిటి రణధివె వర్ధంతి ఏప్రిల్ 6న, ఏప్రిల్ 10 భారత మహిళా కార్మికోద్యమ నేత కాంఎ విమలా రణదివె జయంతి, ఏప్రిల్ 11న కుల వ్యవస్థ నిర్మూలనలతో పాటు మహిళా ఉద్ధరణ, హక్కుల కోసం కృషి చేసిన జ్యోతిరావ్ ఫూలే జయంతి, ఏప్రిల్ 14న రాజ్యాంగ నిర్మాత, అంటరానితనం, బానిసత్వంపై పదునైన ఆయుధాన్ని ఎక్కుపెట్టిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి. ఈ మహానుభావులను స్మరించుకుంటూ, వారి స్ఫూర్తితో ఆర్థిక, సామాజిక ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఈ నేపథ్యంలో ఏప్రిల్ 6 నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలను నిర్వహించాలని సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. గత మూడేండ్లుగా ఈ ఒరవడి కొనసాగుతోంది. మనువాదానికి వ్యతిరేకంగా, కుల వివక్షను అంతం చేయడం, మతోన్మాద, విచ్ఛిన్నకర శక్తులను ప్రతిఘటించడం, సామాజిక న్యాయం కోసం కార్మికవర్గ ఐక్యతను చాటడం వంటి మౌలిక లక్ష్యాలుగా ఈ సామాజిక సామాజిక న్యాయ వారోత్సవాన్ని నిర్వహించాలని కార్మికులకు నిర్దేశిస్తున్నది. సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలపై హింస రెట్టింపు స్థాయిలో పెరిగింది.

# ధీరోదాత్త వనిత సునీత



ప్రపంచ ప్రజలు అందరూ వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూతలానికి క్షేమంగా తిరిగి రావడాన్ని ఆసక్తితో, అచ్చెరువుతో చూశారు. ఆ సమయంలో గూగుల్ ట్రెండ్స్ ప్రకారం సునీతా విలియమ్స్ పేరుతో ఆన్‌లైన్ శోధన 2 మిలియన్లకు చేరుకుంది. కల్పనా చావ్లా తర్వాత అంతరిక్షంలోకి వెళ్ళిన భారతీయ వారసత్వం కలిగిన రెండవ అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్ అనుభవశాలియైన సుప్రసిద్ధ నాసా వ్యోమగామి, మాజీ అమెరికన్ నేవీ కెప్టెన్, అంతర్జాతీయ అంతరిక్ష సంస్థ కమాండర్. ఆమె సెప్టెంబర్ 19, 1965న ఒహాయోలోని యూక్లిడ్‌లో డాక్టర్ దీపక్ పాండ్యా, బోన్నీ పాండ్యా దంపతులకు జన్మించారు. ఆమె తండ్రి దీపక్ పాండ్యా ఒక న్యూరో -అనాటమిస్ట్. ఆయన భారతదేశంలో గుజరాత్ రాష్ట్రంలోని ఝులాసాన్ గ్రామంలో జన్మించాడు. సునీత భర్త మైఖేల్ విలియమ్స్. నీధామ్, మసాచుసెట్స్ ఆమె స్వస్థలం. నీధామ్ హైస్కూల్లో చదువుకుని, 1987లో అమెరికన్ నేవల్ అకాడమీ నుండి ఫిజికల్ సైన్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1995లో ఫ్లోరిడా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుండి ఇంజినీరింగ్ మేనేజ్‌మెంట్‌లో పిజి పట్టా పొందారు. అంతరిక్ష యానానికి ప్రసిద్ధి చెందిన విలియమ్స్ ఆశావహులైన వర్తమాన, భవిష్యత్ వ్యోమగాములకు ఒక శక్తివంతమైన ఆదర్శమూర్తిగా నిలిచారు. ప్రజలు భావించినట్లు ఆమె అంతరిక్షంలో ఇరుక్కుపోలేదు లేదా చిక్కుకు పోలేదు అని నాసా స్పష్టం చేసింది. ఆ వ్యోమగాములను రక్షించడానికి అంతరిక్ష సంస్థ అన్ని వేళలా లైఫ్‌బోట్స్‌ను సిద్ధంగా ఉంచింది. అయితే వారిని తిరిగి తీసుకురావడానికి ఏజెన్సీ సరైన సమయం కోసం వేచివుంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో తొమ్మిది నెలలు గడిపి నాసా వ్యోమగామి సునీతా విలియమ్స్ క్రూ-9 బృందంతో కలిసి మార్చి 19, బుధవారం తెల్లవారుజామున భూమికి తిరిగి వచ్చారు. ఆమె త్వరలో భారత దేశానికి రానున్నదని ఆమె బంధువు తెలియపరిచారు. సునీతా విలియమ్స్ కెరీర్‌లో మొత్తం 62 గంటల 6 నిమిషాలు అంతరిక్షంలో నడిచిన మొదటి మహిళా వ్యోమగామి. నాసా సంస్థ సర్వకాలిక స్పేస్ వాక్ జాబితాలో ఆమెది నాల్గవ స్థానం. విలియమ్స్ మూడు అంతరిక్ష యాత్రలలో 608 రోజులు అంతరిక్షంలో గడిపారు. జూన్ 1998లో నాసా వ్యోమగామిగా ఎంపికైన సునీతకు ఆగస్టు 1998లో శిక్షణ మొదలైంది. తన మొదటి అభియానం తర్వాత, ఆమె ఆస్ట్రోనాట్ ఆఫీస్ సహాయక అధికారిగా పదవి చేపట్టారు. అటుపై ఆమె ఎక్స్‌పెడిషన్ 32లో ఫ్లైట్ ఇంజినీర్‌గా, ఎక్స్‌పెడిషన్ 33లో అంతర్జాతీయ అంతరిక్ష స్టేషన్ కమాండర్‌గా దీర్ఘకాలిక మిషన్‌కు మద్దతునిచ్చారు. నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ జూన్ 5, 2024న బోయింగ్ స్టార్లైనర్ అంతరిక్ష నౌకలో దాని మొదటి సిబ్బందితో కూడిన విమానాన్ని ప్రయోగించారు. జూన్ 6న అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదట్లో దాదాపు ఒక వారం పాటు ఈ అంతరిక్షయానం కొనసాగుతుందని భావించినప్పటికీ, వారి స్టార్లైనర్ మిషన్ బోయింగ్ స్టార్లైనర్ క్యాప్సుల్లో సమస్యల కారణంగా ఈ అభియానం తొమ్మిది నెలలకు పైగా పొడిగించవలసి వచ్చింది. అందుచేత వారు తిరిగి రావడంలో ఆలస్యం జరిగింది. స్టార్లైనర్ సిబ్బంది లేకుండా తిరిగి రావాలని నాసా సంస్థ నిర్ణయించిన తర్వాత, ఈ ఇద్దరు వ్యోమగాములు ఎక్స్‌పెడిషన్ 71/72 సిబ్బందిగా మారారు. మార్చి 2025లో స్పేస్‌ఎక్స్ డ్రాగన్ అంతరిక్ష నౌకలో భూతలానికి క్షేమంగా తిరిగి వచ్చారు.వారి మిషన్ అనుకున్న వ్యవధి కంటే చాలా ఎక్కువగా విస్తరించినప్పటికీ విలియమ్స్, విల్మోర్ తమ సమయాన్ని సద్వినియోగం చేసుకున్నారు. వారు 900 గంటలకు పైగా పరిశోధన, అభివృద్ధిలో నిమగ్నమై, 150కి పైగా శాస్త్రీయ ప్రయోగాలు నిర్వహించారు. జీవవ్యవస్థలపై సూక్ష్మగురుత్వాకర్షణ ప్రభావాలను అధ్యయనం చేయడం, దీర్ఘకాలిక అంతరిక్ష ప్రయాణానికి కొత్త సాంకేతికతలను పరీక్షించడం వారి ముఖ్యమైన అధ్యయనాలలో కొన్ని. వారి ముఖ్యమైన ప్రయోగాలలో ఒకటి యూరోపియన్ ఎన్హాన్స్డ్ ఎక్స్‌ప్లోరేషన్ ఎక్సైజ్ డివైస్ (ఈ4డి) ని పరీక్షించడం. ఇది సైక్లింగ్, రోయింగ్, రెసిస్టెన్స్ వ్యాయామాలను మిళితం చేస్తుంది.ఇది వ్యోమగాములు అంతరిక్షంలో తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. కండరాలు, ఎముకలు దృఢత్వాన్ని కోల్పోవటం గురించిన వారి పరిశోధన భవిష్యత్‌లో అంతరిక్షయానాలకు కీలకం అవుతుంది. వ్యోమగాములు భూమి మీదకు తిరిగి వచ్చాక 'వాస్కులర్, కార్డియో రీకండిషనింగ్' చేయించుకోవలసి ఉంటుంది. వ్యోమగాముల శరీరం మైక్రోగ్రావిటీలో ఉండటానికి అలవాటు పడటం చేత, తల తిరుగుతున్నట్లు, లేవడానికి ఇబ్బందిపడుతున్నట్లు అనిపిస్తుంది' అని నాసాకు చెందిన స్టీవ్ స్టిచ్ మీడియాతో అన్నారు. సాహసనారి కల్పన కల్పన తొలి భారతీయ అమెరికన్ వ్యోమగామి. అంతరిక్షంలోకి వెళ్ళిన తొలి భారతీయ మహిళ. ఆమె తొలిసారిగా 1997లో స్పేస్ షటిల్ కొలంబియాలో మిషన్ స్పెషలిస్ట్ పదవిలో ప్రైమరీ రోబోటిక్ ఆర్మ్ ఆపరేటర్‌గా ప్రయాణించారు. కల్పనా చావ్లా పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాల నుండి ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. ఈ కోర్సును ఎంచుకునేటప్పుడు, భారతదేశంలో ఈ కెరీర్ మార్గాన్ని అనుసరించే అమ్మాయిలకు పరిమిత అవకాశాలు ఉన్నందున, ప్రొఫెసర్లు ఆమెను నిరుత్సాహపరిచే ప్రయత్నం చేశారు. అయితే, చావ్లా ఇదే తాను నిర్ణయించుకున్న అంశమని పట్టుబట్టారు. భారతబాలికలకు సైన్స్ విద్య అవకాశాలను అందించడం పట్ల చావ్లాకు ఎంతో మక్కువ ఉండేది. ఆమె వ్యోమగామిగా ఉన్న సమయంలో కల్పన చదువుకున్న బడి పిల్లలకు నాసా సంస్థ సమ్మర్ స్పేస్ ఎక్స్‌పీరియన్స్ కార్యక్రమంలో పాల్గొనమని ఆహ్వానించింది. 1998 నుండి ప్రతి సంవత్సరం, ఆ స్కూల్ ఇద్దరు బాలికలను హ్యూస్టన్‌లోని ఫౌండేషన్ ఫర్ ఇంటర్నేషనల్ స్పేస్ ఎడ్యుకేషన్ యునైటెడ్ స్పేస్ స్కూల్‌కు పంపేది. కల్పన ఆ బాలికలను తన ఇంటికి భారతీయ విందుకు ఆహ్వానించేది. కల్పనా చావ్లా కొలంబియా అంతరిక్ష షటిల్ (1997) నుండి అనేక ప్రయోగాలను నిర్వహించింది. వాటిలో సూక్ష్మగురుత్వాకర్షణలో మొక్కల పునరుత్పత్తిని అధ్యయనం చేసే ప్రాజెక్టులు, అంతరిక్షంలో పదార్థాలు ఎలా ప్రవర్తిస్తాయో అధ్యయనం చేయడం వంటివి ఉన్నాయి. అదనంగా, చావ్లా రోబోటిక్ ఆర్మ్ ఉపయోగించి స్పార్టాన్ 201 అనే ఉపగ్రహాన్ని మోహరించారు. ఇది సూర్యుని బయటి పొర అయిన కరోనాను అధ్యయనం చేయడానికి ఉద్దేశించబడింది. 2003లో, స్పేస్‌షటిల్ కొలంబియా విపత్తులో దురదృష్టవశాత్తు మరణించిన ఏడుగురు సిబ్బందిలో కల్పన ఒకరు. అయితే, చావ్లా వారసత్వం కొనసాగుతోంది. ముఖ్యంగా, ఆమె ప్రతిభ, కృషి భారతదేశంలోనే గాక ప్రపంచ వ్యాప్తంగా యువత అంతరిక్షయానంలో కెరీర్లను పరిగణించేలా ప్రేరణ నిచ్చింది.

# రోగనిరోధకశక్తిలో సి విటమిన పాత్ర




ప్రతీ ఏటా ఏప్రిల్ 4న జాతీయ విటమిన్ సి దినోత్సవం జరు పుకుంటారు. ఈ దినోత్సవం ఆరోగ్యానికి విటమిన్ సి ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, దాని ఆరోగ్యప్రయో జనాలను ప్రచారం చేయడం లక్ష్యంగా ఏర్పాటైంది. విటమిన్ సి అనేది శరీరానికి అత్యవసరమైన పోషక పదార్థం, ఇది శరీర రోగనిరోధక శక్తిని పెంచడం, చర్మ ఆరోగ్యాన్ని కాపాడటం మరియు కణాలను రక్షించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. విటమిన్ సి, లేదా ఆస్కార్బిక్ ఆమ్లం, ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ మరియు అనేక శారీరక ప్రక్రియలకు అవసరమైన పోషకం. శరీరం దీనిని స్వంతంగా ఉత్పత్తి చేయలేదు కాబట్టి, మనం తీసుకునే ఆహారం ద్వారా లేదా సప్లిమెంట్ల ద్వారా దీనిని పొందాలి.విటమిన్ సి విస్తృత ప్రయోజనాలలో.. రోగనిరోధకశక్తిని పెంచడం ద్వారా విటమిన్ సి తెల్లరక్తకణాల ఉత్పత్తిని పెంచడమే కాకుండా, వాటి పనితీరును కూడా మెరుగుపరుస్తుంది. ఇవి శరీరంలోకి ప్రవేశించే హానికరమైన బ్యాక్టీరియా, వైరస్‌లతో పోరాడటానికి సహాయపడతాయి. అంతేకాకుండా, విటమిన్ సి యాంటీబాడీల ఉత్పత్తికి కూడా తోడ్పడుతుంది, ఇవి ఇన్ఫెక్షన్లను గుర్తించి నాశనం చేస్తాయి. కాలాజెన్ ఉత్పత్తిలో విటమిన్ సి కీలక పాత్ర పోషిస్తుంది. కాలాజెన్ అనేది చర్మం, ఎముకలు, కండరాలు, రక్త నాళాలు, ఇతర కణ జాలాలను కలిపి ఉంచే ఒక ప్రోటీన్. గాయాలు త్వరగా మానడానికి మరియు కొత్త కణజాలం ఏర్పడటానికి ఇది చాలా అవసరం. విటమిన్ సి రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుంది. రక్తనాళాల పనితీరును మెరుగు పరుస్తుంది. ఇది శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో కూడా కొంత పాత్ర పోషిస్తుంది, తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.విటమిన్ సి ఒక శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌కావడం వల్ల, ఇది శరీరంలోని కణాలను ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తుంది. ఈ ఫ్రీ రాడికల్స్ క్యాన్సర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు కారణ మవుతాయి. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదం తగ్గుతుందని సూచిస్తున్నాయి.విటమిన్ సి మెదడు పనితీరుకు కూడా అవసరం. ఇది న్యూరో ట్రాన్స్‌మిటర్ల ఉత్పత్తిలో పాల్గొంటుంది, ఇవి మానసిక స్థితి, అభిజ్ఞా పనితీరును ప్రభావితం చేస్తాయి. కొన్ని పరిశోధనలు విటమిన్ సి మానసిక ఒత్తిడిని తగ్గించడంలో, మానసిక స్థితిని మెరుగుపరచడంలో సహాయపడుతుందని సూచిస్తున్నాయి. వయస్సు పెరిగే కొద్దీ వచ్చే కంటి సమస్యల్లో మచ్చల క్షీణత ఒకటి. విటమిన్ సి, ఇతర యాంటీ ఆక్సిడెంట్లతో కలిసి, ఈ సమస్యను నివారించడంలో లేదా ఆలస్యం చేయడంలో సహాయ పడుతుంది. కొన్ని అధ్యయనాలు విటమిన్ సి ఆస్తమా లక్షణాలను తగ్గించడంలో సహాయ పడుతుందని సూచిస్తున్నాయి, ముఖ్యంగా పిల్లలలో. ఇది శ్వాసనాళాల్లోని వాపును తగ్గించడంలో సహాయ పడుతుంది. విటమిన్ సి లోపం వల్ల స్కర్వీ వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలు వస్తాయి. అయితే, స్వల్పకాలిక లోపం కూడా అలసట, బలహీనత, చిగుళ్ళ వాపు మరియు రక్తస్రావం, చర్మంపై దద్దుర్లు వంటి సమస్యలకు దారితీస్తుంది. ఆహారంలో తగినంత విటమిన్ సి లేకపోవడం వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది, దీని వలన తరచుగా ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. విటమిన్ సి పుష్కలంగా లభించే ఆహారాలు చాలా ఉన్నాయి. నారింజ, నిమ్మ, ద్రాక్షపండు, బత్తాయి, బెర్రీలు: స్ట్రాబెర్రీలు, బ్లూబెర్రీలు, రాస్ప్‌బెర్రీలు, బ్రోకలీ, క్యాప్సికం (ముఖ్యంగా ఎరుపు మరియు పసుపు), బంగాళా దుంపలు, టమోటాలు, పాలకూర, క్యాబేజీ, కివి, మామిడి, బొప్పాయి, పుచ్చకాయ.విటమిన్ సి నీటిలో కరిగే విటమిన్ కాబట్టి, వంట చేసేటప్పుడు కొంత మొత్తం కోల్పోయే అవకాశం ఉంది. అందువల్ల, పండ్లను మరియు కూరగాయలను పచ్చిగా తినడం లేదా తక్కువ నీటిలో తక్కువ సమయం ఉడికించడం మంచిది. జాతీయ విటమిన్ సి దినోత్సవం మన ఆరోగ్యానికి ఈ ముఖ్యమైన పోషకం యొక్క ప్రాముఖ్యతను గుర్తు చేస్తుంది. విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచడం నుండి కణజాల మరమ్మత్తు వరకు అనేక కీలకమైన విధులను నిర్వహిస్తుంది. మన ఆహారంలో విటమిన్ సి అధికంగా ఉండే పండ్లు మరియు కూరగాయలను చేర్చుకోవడం ద్వారా మనం ఆరోగ్యకరమైన మరియు శక్తివంతమైన జీవితాన్ని గడపవచ్చు. ఈ రోజున, విటమిన్ సి ప్రయోజనాలను గుర్తించి, మన రోజువారీ ఆహారంలో దానిని చేర్చుకోవడానికి ప్రయత్నిద్దాం.

# బాధిత కుటుంబానికి అండగా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



### చిక్సిత కోసం రెండు లక్షల ఎల్ ఓ సి అందజేత

**ముత్తారం అగ్నిదారా న్యూస్** ఈ రోజు మంథని నియోజకవర్గంలోని ముత్తార మండలం ఒడేడు గ్రామానికి చెందిన మహమ్మద్ చాంద్ పాషా గారికి అనారోగ్య వైద్య చికిత్సకి సంబందించిన ( 2,00,000 ) నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుత ఎన్నట్లు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలుపగా వెంటనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య ఖర్చుల నిమిత్త వీరికి రెండు లక్షల ఎల్ ఓ సి మంజూరు చేయించి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు ఈ రోజు వారికి హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందచేయడం జరిగింది.రెండు లక్షల ఎల్ ఓ సి మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# మృతుడు కుటుంబానికి ఆర్ధిక సహాయం అందజేత



### ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** చారకొండ మండలం జేపల్లి గ్రామపంచాయతీ నెమలిగుట్ట తండాకు చెందిన రాత్లావత్ గోగ్లి కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రోజున మరణించడం జరిగింది.ఈ విషయం మున్నా రాథోడ్ ధ్వారా మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసీ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది వెంటనే స్పందించి కుటుంబ సభ్యులకు అంత్యక్రియలకు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మున్నా రాథోడ్, కేలవత్ నాయక్, శ్రీను నాయక్, కొర్రవత్ గోపాల్ నాయక్ తో పాటు బిఆర్ యస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అబద్ధపు హామీలతో నిరుద్యోగులకు అన్యాయం



### బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఇస్తామన్న ?4000 నిరుద్యోగ భృతి హామీని మరియు 18 ఏళ్లు నిండిన యువతకు ఇస్తామన్న ఎలక్ట్రిక్ స్కూటీలు పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలు ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని ఎద్దేవా చేసిన బిఆర్ఎస్వి అధ్యక్షుడు దారమోని గణేష్. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన యూత్ డిక్లరేషన్ మరియు రెండు లక్షల ఉద్యోగాల భర్తీ ఏమయ్యాయని ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం నర కాలం అయినా ఇప్పటికీ రెండు లక్షల ఉద్యోగాలు కాదు కదా కనీసం 2000 ఉద్యోగాలు కూడా నింపకపోవడం విడ్డూరమని గణేష్ అన్నారు.

భారత రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రకటించిన ఉద్యోగాలకే నియామక పత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందంటూ, నిరుద్యోగ యువతను కాంగ్రెస్ మోసం చేసిందని ,కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు హామీలను ఎండగట్టడం కోసం రాష్ట్రంలోని విద్యార్థులు, యువత ఈ నెల 27న వరంగల్ లో జరిగే భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో తరలిరావాలని దారమోని గణేష్ పిలుపునివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో శేఖర్ గౌడ్,కృష్ణ,రమేష్, పెరుమాళ్ళ కృష్ణ, పరుశరాములు,రవి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో బాలలకు పోషక పదార్థాలు అందించాలి

### సి డి పి ఓ శాంతి రేఖ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామంలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమంలో పాల్గొన్న సిడిపిఓ శాంతి రేఖఆమనగల్ ప్రాజెక్టు వెల్జాల్ సెక్టార్ లోని రాంపూర్ గ్రామంలోని అంగన్వాడీ 1,2 కేంద్రాలలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా ఎస్ ఎ ఎం అతి తీవ్ర పోషణలో ఉన్న పిల్లలను, పునరావాస కేంద్రం (ఎన్ ఆర్ సి) ముందస్తు రఫేరల్ చేయడం యొక్క ప్రాముఖ్యతపై సమాజానికి అవగాహన కల్పించడానికి అంగన్వాడీ కేంద్రాలలో రిఫరల్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని వివరించిన ఆమనగల్ సి డి పి ఓ శాంతి రేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో, సుప్రవైజర్ తిరుమల, అంగన్వాడీ టీచర్లు ఎం పద్మ , లక్ష్మీదేవి, మహిళా తల్లులు ఆయాలు పాల్గొనడం జరిగింది.

# ఆహార భద్రత'పై ప్రజలకు అవగాహన పెంచాలి

### ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేయాలి

### రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నల్గొండ జిల్లాలోని జాతీయ ఆహారభ ద్రత చట్టంపై ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని అధికారులను రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు.నల్గొండ జిల్లాలోని కొండ మల్లేపల్లి ,దేవరకొండ మండలలో విస్తృతంగా పర్యటించినా తర్వాత కలెక్టరేట్లో మంగళవారం కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఆకలి చావుల నుంచి ప్రజలను కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం 2013లో ఆహార భద్రత చట్టాన్ని తీసుకువచ్చిందని,తెలంగాణ సర్కారు 2017 నుంచి అమలు చేస్తున్నదని రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి గుర్తుచేశారు.వివిధ సంక్షేమశాఖల ద్వారా పేద ప్రజలకు ఆరోగ్య సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు చట్టం ఉపయోగపడుతుందన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి ప్రాధాన్యమిస్తూ విద్య,వైద్యం,వ్యవసాయం వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నదని తెలిపారు.ఇందులో భాగంగా తెల్లరేషన్ కార్డుదారులకు ఉచితంగా నిత్యావసర సరుకులు అందిస్తున్నదని,ప్రతి రేషన్ కార్డు లబ్ధిదారుడికీ నెలనెలా బియ్యం సక్రమంగా అందించాలని సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టి కాహారం పంపిణీ,ప్రభుత్వ విద్యా సంస్థల్లో మధ్యాహ్న భోజనపథకం,ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంక్షేమశాఖ ద్వారా సంక్షేమ హాస్టల్లో ఉచిత వసతి,భోజనం వంటి సౌకర్యాలు కల్పిస్తుందన్నారు.ప్రజల ఆరోగ్య స్థితిగతులపై సర్వే చేసి,పౌష్టికాహారంతో పాటు వైద్యం అందించే ఏర్పాట్లు చేయాలని వైద్య ఆరోగ్యశాఖకు సూచించారు.రాష్ట్ర ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అమలు చేసేలా చూడాల్సిన బాధ్యత జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులపై ఉందని సూచించారు. జిల్లా,మండల,గ్రామీణస్థాయిలో ఫుడ్ సెక్యూరిటీ ఎన్ఫోర్స్మెంట్టీంలను ,విజిలెన్స్ కమిటీ లను ఏర్పాటుచేసుకొని,ఆహార భద్రత చట్టంపై ప్రజలకు మరింత అవగాహన పెంచాలన్నారు. ఈ జిల్లా పర్యటనలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి తో కమిషన్ సభ్యులు భారతి, శారద, జ్యోతి లతో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామానికి చెందిన చెదురుపల్లి పుష్ప ఆకస్మికంగా మరణించడం జరిగింది.గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల అండతో పుష్ప కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు 25 కిలోల బియ్యం బస్తా 10 కేజీల చికెన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో,గ్రామ పాల ఉత్పత్తి దారుల సంఘం ఉపాధ్యక్షులు పలుస రామచంద్రయ్య, డీలర్ దస్తగిరి, మేకల పాండు, పోలే రవి ,మాజీ వార్డ్ సభ్యులు వెంకటయ్య ,దున్న రామానుజన్, మేకల స్వామి, ఓర్స రవి తదితరులు పాల్గొన్నారు.

# వరదనీరు ప్రవేశించకుండా కల్వర్టు నిర్మించాలి సిపిఎం నాయకులు సిద్దయ్య



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** ముకురాల గ్రామంలోని ఎస్సీ కాలనీ గుండూరు రోడ్లో ఉన్న కల్వర్టు గుండా పొలాల నుండి వచ్చేవర్షపునీరు కల్వర్టు నుండి పోకుండా ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి దాదాపు 100 ఇండ్ల పై వరద నీరు మురుగునీరు పారుతుందని వర్షం నీటికి పాములు తేళ్లు రావటమే కాకుండా ఇండ్ల పునాదుల్లోకి నీరు వెళుతుందని దానివల్ల గోడలు ఇల్లు కూలే ప్రమాదం ఉందని వర్షాకాలం రాకముందే ఇండ్ల పై భాగంలో మరొక నూతన కల్వర్టును నిర్మించాలని అదేవిధంగా గ్రామ పంచాయతీ వరకు మెయిన్ రోడ్డు సిసి రోడ్డు లేనందున గుంతల మాయమై వర్షాకాలంలో నడవడానికి రాకుండా అవుతుందని సిపిఎం మండల నాయకులు ఎం సిద్దయ్య తెలిపారు. సిసి రోడ్ కూడా నిర్మించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో వెంకట్ రాములు కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సి పి ఎం గ్రామ కమిటీ కార్యదర్శి పరమేష్, వెంకటయ్య ,హుస్సేన్, రామార్జున్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి. ఆంజనేయులు తో పాటు బద్రి పాల్గొన్నారు.

# జై భీమ్ అడుగుజాడల్లో ప్రజలు సమాన మార్గంలో నడవాలి




### జై భీమ్ సంవిధాన్ నినాదంతో పాదయాత్ర ప్రారంభం

### ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలంలోని వెంకటాపూర్ తండాలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి జైభీమ్ జై సంవిధాన్ అభియాన్ పాదా యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి మాట్లాడుతూ,మన దేశంలో సత్య, అహింస, సిద్ధంతాలను మహాత్మ గాంధీ పాటించారని భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో,కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శతాబ్ది టౌన్ షిప్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకుల తది తరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేల సమక్షంలో ఘనంగా బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాద్ లోని నోవాటెల్ హెూటల్ లో నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లఐలయ్య , కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి , నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుల్లా రాజేష్ రెడ్డి, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎమ్మెల్సీ లు కూచకుంట్ల దామోదర్ రెడ్డి, బొగ్గరపు దయానంద్ లు రామ కృష్ణకు శాలువాలు కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి అభినందించారు వేడుకల్లో మాజీ స ర్పంచ్ భూపతి రెడ్డి, ఆనంద్ కుమార్,, సంజీవ యాదవ్,, శశి పాల్ రెడ్డి ,రామ్ రెడ్డి లు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ అనాధ పేద పిల్లల చదువుకు భరోసా



### తెలంగాణ మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం లోని గుండూరు గ్రామానికి చెందిన బోడ బీరప్ప కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించడం జరిగింది. ఇంటి పెద్ద బీరప్ప మృతి చెందడంతో భార్య ,పిల్లలు ఆర్థిక ఇబ్బందులతో పిల్లల్ని చదివించుకోలేని పరిస్థితిని గురించి కార్మిక సంఘం అధ్యక్షుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య ప్రకాష్ రావు ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ , బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ స్పందించి గుండూరు గ్రామంలోని బీరప్ప ఇద్దరి పిల్లలని చేర తీసి వారి కుటుంబానికి అండగా ఉంటానని తెలియజేసి, బీరప్ప ఇద్దరి మగ పిల్లల చదువుని తమ ట్రస్టు ద్వారా చదివించే బాధ్యత తీసుకుంటామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు విజయ్ గౌడ్,మాజీ సర్పంచ్ మేకల శ్రీను,ధారమొనీ గణేష్,పెరుమల్ల కృష్ణ,తది తరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు..



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ప్రజల సౌకర్యార్థం చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ ఎం. వాసంతి అన్నారు.కమాన్ పూర్ మండల తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం చలివేంద్రాన్ని తహసిల్దార్ ఎం వాసంతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యాలయానికి వచ్చి వెళ్లే ప్రజల కొరకు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. వేసవిలో తీవ్ర ఎండలు ఉండడంతో దూర ప్రాంతాల నుండి వచ్చే వారికి కార్యాలయంలోనే చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ స్రవంతి ,సీనియర్ అసిస్టెంట్ సతీష్, సిబ్బంది శ్రీనివాస్ ,ప్రదీప్, గౌ స్ కుల రజిత, తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంపై గ్రామస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి.

### రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఆదేశం



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టం పై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ తన ఛాంబర్ లో కలెక్టరేట్ సూపరింటెండెంట్ లతో భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన కల్పించడం పై సమీక్ష నిర్వహించారు. భూ భారతి చట్టం- 2025 పై రైతులకు అవగాహన కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ఏప్రిల్, 17 నుండి మండలాల వారీగా రైతు వేదికల్లో రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి చట్టం పై అవగాహన, అనుమానాలను నివృత్తి చేయాలని సూచించారు. ధరణి స్థానంలో వచ్చిన భూ భారతి చట్టం- 2025 ప్రకారం ఒకేరోజు రిజిస్ట్రేషన్ తో పాటు మ్యుటేషన్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. అయితే రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసే ముందు సంబంధిత భూమి సర్వే చేసే మ్యాప్ తయారు చేయడం జరుగుతుంది. తహసిల్దార్ ద్వారా భూ రిజిస్ట్రేషన్ అయిన వెంటనే మ్యుటేషన్ చేస్తారని తద్వారా నెలల తరబడి మ్యుటేషన్ కొరకు తిరగటం ప్రత్యేకంగా దరఖాస్తు చేసుకోవడం ఉండదన్నారు. అదేవిధంగా ప్రతి రిజిస్ట్రేషన్ భూమికి పట్టాదార్ పాస్ పుస్తకంలో హద్దులతో కూడిన చిత్రపటం ఉంటుందని, భూదాన్ యూనిక్ గుర్తింపు నెంబరు కేటాయించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ధరణిలో పెండింగ్ ఉన్న ఫిర్యాదులను నిర్ణీత గడువులోపు పరిష్కరించేందుకు చట్టంలో వెసులుబాటు కల్పించారని తెలియజేశారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అవకాశం ఉంటుంది. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం, భూ సమస్యల పరిష్కారానికి రెండెంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుంది. రైతులకు ఉచిత న్యాయ సహాయం, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దు చేసే అధికారం భూ భారతి చట్టంలో కల్పించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు, సెక్షన్ సూపరింటెండెంట్ లు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి రక్షణ కవచం బి.జె.పి





### కాంగ్రెస్ పార్టీనీ నిందిస్తే బి.జె.పీకి నొప్పి పుడుతుంది

### బి.జె.పి,కాంగ్రెస్ పార్టీల చీకటి స్నేహం

### పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసిన రేవంత్ రెడ్డి తెలంగాణ ముద్దుబిడ్డానా?

### తెలంగాణ ప్రజలకు అండదండ గులాబీ జెండా

### గోపాల్ పేట మండల రజతోత్సవ సన్నాహక సమావేశంలో సింగిరెడ్డిరెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** ఏప్రిల్ 27న వరంగల్ నందు జరగబోవు రజతోత్సవ సన్నాహక సమావేశం ఈరోజు గోపాల్ పేట మండల కేంద్రంలో పార్టీ అధ్యక్షులు బి.బాలరాజు అధ్యక్షతన జరిగింది.ఇట్టి సమావేశంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ఈ రాష్ట్రనికి అండ కె.సి.ఆర్ గులాబీ జెండా అని బి.జె.పి,కాంగ్రెస్ పార్టీలు చీకటి స్నేహం చేస్తూ రాష్ట్ర ప్రజల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్నాయని అన్నారు. అందుకే తెలంగాణ అస్థిత్వం కాపాడేది కె.సి.ఆర్ అని అన్నారు.పాలమూరు ముద్దుబిడ్డను అని చెప్పుకొనే రేవంత్ రెడ్డి కేవలం 600కోట్లు ఖర్చు పెడితే 12లక్షల ఎకరాలకు సాగు నీళ్ళు ఇవ్వవచ్చని ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.మార్కెట్ యార్డ్ ఏర్పాటులో నిబంధనలు పాటించకుండా కాంగ్రెస్ ఆర్భాటం చేస్తున్నారు. మండలంలో మార్కెట్ యార్డ్ ఏర్పాటు చేయాలంటే ప్రాథమిక నోటిఫికేషన్ ఇస్తారు దాని తరవాత తుది నోటిఫికేషన్ తర్వాత గెజిట్ వస్తుంది ఈ నిబంధనలు పాటించకుండా ప్రజలను మభ్యపెట్టడానికి శంకుస్థాన చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలలో విఫలమైందని కరెంట్ కోతలు,సాగు నీళ్ళు లేక పంటలు ఎండిపోతున్నాయని రైతులకు రుణమాఫీ లేదని,రైతు భరోసా లేదని,రైతు బీమా లేదని,యువకులకు 2లక్షల ఉద్యోగాలు లేవని,మహిళలకు 2500లేవని,తులం బంగారం లేదని,రైతు కూలీలకు 12000 లేవని, రియల్ ఎస్టేట్ కుదేలు అయిందని భూముల ధరలు సగానికి పడిపోయాయని జీవనాధారం కోల్పోయి రియల్టర్స్,మధ్యవర్తులు ఆత్మహత్యలకు పాల్పడు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అన్ని రంగాలలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసేందుకు కె.సి.ఆర్ రజతోత్సవ సభకు సంకల్పించారని లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచారు.ప్రతి గ్రామములో సమావేశాలు ఏర్పాటు చేసుకొని గులాబీ జెండా ఆవిష్కరణ చేసి బయలుదేరాలని సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించాలని కోరారు. ఈ సమావేశములో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్,జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్,బి. బాలరాజు,మాజీ ఎం.పి.పిసంధ్య,తిరుపతయ్య ,చంద్రశేఖర్, శేఖర్,తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు మతీన్, సయ్యద్. జెమీల్,సునీల్ వాల్మీకి,రాజేష్ గౌడ్పాల్గొన్నారు.

# నెల 20న ఖనిలో యువ కార్మిక సదస్సు



### ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** సింగరేణి కార్మికుల హక్కుల సాధన,సంస్థ పరిరక్షణ కోసంగోదావరిఖని ఈ నెల 20న యువ కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆర్జీ వన్ బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం తెలిపారు.మంగళవారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా వర్క్ షాప్ లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు కు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి,యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు,యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్,ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఖాసీం హాజరుకానున్నట్లు చెప్పారు.సింగరేణి లో మరో ఐదు సంవత్సరాల వరకు బొగ్గు నిల్వలు ఉన్నాయని,కొత్త గనులు వస్తనే సింగరేణికి మనుగడ ఉందన్నారు.లేకుంటే యువ కార్మికులకు ఉద్యోగ భద్రత కరువయ్యే ప్రమాదం ఉందన్నారు.సంస్థ పరిరక్షణ,కార్మికుల సంక్షేమం కోసం ఈ సదస్సులో పలు నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని,ఈ సదస్సులో యూనియన్ నాయకులు,కార్యకర్తలు,యువ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆరెల్లి కోరారు.ఈ సమావేశంలో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్ దొంత సాయన్న,డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి,నాయకులు చంద్ర మోహన్,రాజకిషోర్,ఊరడి అంజయ్య పాల్గొన్నారు.

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్



### నేతకాని సంఘం సీనియర్ నాయకులు కోట లక్ష్మీనారాయణ

**అగ్నిధార న్యూస్ ,(మంథని):** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని నేతకాని సంఘం సీనియర్ నాయకులు కోట లక్ష్మీనారాయణ అన్నారు. బుధవారం అరెంద నేతకానీ వాడ యూత్ ఆధ్వర్యంలో శ్రీ బాల విశ్వనాథ స్వామి దేవాలం వద్ద అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన హాజరై అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించారు. మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోట మహేష్, జాడి రామస్వామి, జిమిడి రాజు ,దుర్గం లచ్చయ్య, జాడి ప్రభాకర్, ఉయ్యాల నవీన్ ,జనగామ , రజినీకాంత్ ,నూకల రాజశేఖర్ ఆకుదారి అర్జున్ , ఆకుదారి సిద్దు ,నూకల బన్ను , నూకల రాజేందర్ ,నూకల తిరుపతి , జాడి రాజయ్య ,గాడేపు బానేష్ ,ఊట్ల అనిల్ సత్యనారాయణ రెడ్డి , తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# జైభీమ్ సంవిధాన్ ద్వారా బడుగు బలహీనవర్గాలకు సరైన న్యాయం




### సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం లో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం నగారగడ్డ తండా బైరాపూర్ గ్రామాలలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ,ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలు మరియు బాపూజీ గురించి చేసిన సేవలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగ గురించి వివరణ జై సంవిధాన్ అందరికీ సమానత్వం హక్కులు కొరకు కాంగ్రెస్ పార్టీ పిలుపుమేరకు కార్యక్రమం చేపట్టడం జరిగింది.పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పొలం లేని రైతులకు పొలము లేని కూలీలకు ఆత్మీయ భరోసా కొత్త రేషన్ కార్డులు రుణమాఫీ రైతు భరోసా ఎకరాకు 12,000 ఎస్సీ వర్గీకరణ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఉచిత కరెంటు 500 కే గ్యాస్ సిలిండర్ ప్రభుత్వం వచ్చినాక 55 వేల ఉద్యోగాలు గ్రామాలలో సిసి రోడ్లు కొత్తగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ సన్న బియ్యంతో పేదల ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం ఇంకా ఎన్నో కార్యక్రమాల శ్రీకరం చుట్టుతుంది.అని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో,మాజీ సర్పంచ్ భూపతి రెడ్డి,సంజీవ్ యాదవ్,పర్వతు రెడ్డి,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మానసిక శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ఔషధం వంటిది కళ

### మనుషులను సామాజిక అవగాహన వైపు నడిపిస్తుంది కళ

### గంగవరం రామకృష్ణారెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా: :** కళాకారులలో ఉన్నకళ మానసిక శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఔషధంగా పనిచేస్తుందని, మానవులను సామాజిక అవగాహన వైపు నడిపించే ఒక సాధనం లాంటిది కళ అని మంగళవారం ప్రపంచ ఆర్ట్ డే సందర్భంగా వనపర్తి కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి అన్నారు. కళాకారులు తమ సృజనాత్మకత నైపుణ్యాలను ఊహలను ఉపయోగించి దృశ్య రూపంలో కానీ, శ్రవణ రూపం లో కానీ ప్రజలకు సులువుగా అర్థమయ్యే రీతిలో సృష్టించిన రూపమేకళ లేక ఆర్ట్ అని అంటాం.ఏప్రిల్ 15 ప్రపంచ ఆర్ట్ డే సందర్భంగా,ప్రపంచవ్యాప్తంగా ముఖ్యంగాతెలంగాణ కవులకు,కళాకారులకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కళాకారులను, కళాత్మక సృజనను, కళయొక్క ప్రాముఖ్యతను దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా విస్తరింప చేయాలని ప్రతి కళాకారుడు లియోనార్డ్ వలె జ్ఞానాన్ని మానవత్వాన్ని కలిగి ఉంటారని ఆయన అన్నారు. కావున ప్రతి కళాకారుని గౌరవించడం మనసాంప్రదాయంతో పాటు, కళాకారులు భవిష్యత్ తరాలకు అవసరం వారిని కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని ఆయన అన్నారు. కళాకారులను ప్రోత్సహిద్దాం, సృజనాత్మకతను పెంపొందిద్దాం, సంస్కృతల వైవిధ్యాలను ప్రోత్సహించుకుందాం, అని ఆయన పిలుపునిచ్చారు.


# ధర్నాలు రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదు

### – మంథని ఎస్సై డి. రమేష్




**అగ్నిధార న్యూస్ మంథని :** ధర్నాలు, రాస్తారోకోలు చేస్తే ఉపేక్షించేది లేదని మంథని ఎస్సై డి.రమేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మత విద్వేషాలు, ధర్నాలు రాస్తారోకోలు అనుమతి లేకుండా ఎవరైనా నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ముందస్తు అనుమతులు లేకుండా ఎలాంటి ర్యాలీ నిర్వహించరాదన్నారు.డీజే లకు అనుమతి లేదని, డ్రోన్ కెమెరాలను ఎగరవేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎవరైనా నిరసనలు, దిష్టిబొమ్మ దగ్ధ%శీ% చేస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రజలు , ప్రజా ప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో పోలీసులకు సహకరించాలని కోరారు.

# బ్రాస్ బ్యాండ్ వర్కర్ మండల అధ్యక్షుని ఎన్నిక



జిల్లా బ్రాస్ బ్యాండ్ వర్కర్స్ యూనియన్
రి.నెం. E-2012, ఉమ్మడి కరీంనగర్ జిల్లా

| గౌరవ అధ్యక్షులు | అధ్యక్షులు | ప్రధాన కార్యదర్శి |
|---|---|---|
| యన్.రామయ్య | ఇ.రాజయ్య | యం.డి.సాహెబ్ హుస్సేన్ |
| సెల్ : 9133404762 | సెల్ : 9849261172 | సెల్ : 9849336380 |

తేది: 15.04.2025

| | | |
|---|---|---|
| గౌరవ అధ్యక్షులు | ఎం.డి. రహీమ్, | 9704136302 |
| అధ్యక్షులు | కలవేణ శ్రీనివాస్, | 9502592575 |
| ఉపాధ్యక్షులు | 1) మడిపెల్లి దేవేందర్, | 9848784340 |
| | 2) కండె సదయ్య, | 8008866704 |
| ప్రధానకార్యదర్శి | కండె శేఖర్, | 8555814858 |
| సహాయ కార్యదర్శి | 1) ఎండి. ఖాసిం | 9573755771 |
| | 2) బండ శంకర్ | 9652373498 |
| కోశాధికారి | మల్యాల రాంచంద్రం | 8106786358 |
| కార్యవర్గ సభ్యులు | | |

| | | |
|---|---|---|
| 1) | ఎండి. రాజు మహ్మద్ | 8790953612 |
| 2) | యూసుఫ్ | 8106687594 |
| 3) | తగరం లింగయ్య | |
| 4) | ఇరికిల్ల శంకర్ | |

ఇట్లు
(ఎండి. సాహెబ్ హుస్సేన్)
ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి

**అగ్నిధారన్యూస్ ముత్తారం:** ముత్తారం మండలంలో బ్రాస్ బ్యాండ్ యూనియన్ ఆఫీస్ వద్ద పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ఇ. రాజయ్య సమక్షంలో ముత్తారం మండలంలోని బ్యాండ్ వర్కర్లు అందరూ కలిసి ముత్తారం మండలం ఓడెడు గ్రామానికి చెందిన ఎమ్ డి రహీం ని గౌరవ అధ్యక్షుడిగా ముత్తారం గ్రామానికి చెందిన కలవెన శ్రీనివాస్ ను అధ్యక్షుడు గాను ఉపాధ్యక్షులుగా మడిపెల్లి దేవేందర్, కండే సదయ్య ప్రధాన కార్యదర్శి గా కండే శేఖర్ కోశాధికారి గా మల్యాల రాంచంద్రం ను ఎన్నుకున్నారు.

# దేశ సేవలో యువత ముందుండాలి



### కమాండింగ్అధికారి జయంతి

**అగ్నిధార న్యూస్ (రామగుండం):** దేశ సేవలో యువత ముందుండాలని 95 బెటాలియన్ ఎన్ సిసి కమాండింగ్ అధికారి జయంత్అన్నారు. ఈ మేరకు మంగళవారం ఎన్టిపిసి టౌన్షిప్ లోని కేంద్రీయవిద్యాలయంను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా స్కూల్లోని విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ..... యువతకు భద్రత బలగాల్లో ఎన్నో అవకాశాఉన్నాయని, సాహసం, ధైర్యం గల యువతకు త్రివిధదశాల్లో, పారామిలిటరీ దళాల్లో ఉపాది అవకాశాలు.అనేకం ఉన్నాయని పేర్కొన్నారు. కాశిరక సామర్థ్యాన్ని పెంచుకొనిఅవకాశాలను అందిపుట్టికోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కే వి పాఠశాల ప్రిన్సిపాల్ శోభన్బాబు, ఎన్సిసి ఇంచార్జ్ వకీల్ సింగ్ సీనియర్ అధ్యాపకులు బ్రహ్మయ్య, ఎన్సిసి విద్యార్థులు,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



**అగ్నిధార న్యూస్ మంథని :** ఆర్టీసీ బస్సుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు నివారణ చర్యలపై ఫైర్ అధికారులు ఆర్టీసీ కార్మికులకు అవగాహన కల్పించారు.అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం మంథని ఆర్ టి సి బస్ డిపోలో సిబ్బందికి, కార్మికులకు అగ్ని మాపక శాఖ ఆధ్వర్యంలో ప్రమాదాల నివారణ చర్యలపై వివరించారు. అగ్ని ప్రమాదాలు జరిగినపుడు ఎలా నివారణ చేయాలో, ప్రయాణికులు ఆర్ టి సి బస్సుల్లో ప్రయాణం చేసేటపుడు ఏదైనా ప్రమాదం సంబవించినప్పుడు సిపిర్ ఎలా చేయాలో డ్రైవర్, కండక్టర్ లకు అవగాహన కలిగించామని మంథని అగ్నిమాపక అధికారి శివ శంకర వర ప్రసాద్ పేర్కొన్నారు. అదే విధంగా ప్రయాణ ప్రాంగణాల్లోని ప్రయాణికులకు అగ్నిమాపక నివారణ కర పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది లీడింగ్ ఫైర్ మెన్ మేడ దేవేందర్, ఫైర్ మెన్ నరేందర్, రఘు, డ్రైవర్ రమేష్, నాగరాజు, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యాతనపల్లి బ్రిడ్జి ప్రారంభం





### రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ,

### ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి..

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** క్యాతనపల్లి మున్సిపాలిటీ ప్రజల దశాబ్దాల కళ నేడు నెరవేరింది..క్యాతనపల్లి రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభమైన వేల పుర ప్రజానీకం మురిసింది. పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశి కృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథులుగా హాజరై బ్రిడ్జిని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎంపీ వంశి కృష్ణ మాట్లాడారు. ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా ఈ ప్రాంతానికి వచ్చినప్పుడు బ్రిడ్జి సమస్య ప్రధాన అంశంగా ఉండేదని, ఎమ్మెల్యే గా వివేక్ గెలిచిన సంవత్సర కాలంలో బ్రిడ్జి పనులు పూర్తి చేస్తామని ఇచ్చిన మాటప్రకారం ప్రజల కోరిక నెరవేర్చామని తెలిపారు. కరోనా సమయంలో నిలిచిన అజ్ని ప్యాసింజర్ రైలును పునరుద్ధరించడం జరిగిందని పేర్కొన్నారు. సింగరేణిలో కాక వెంకటస్వామి మొదలు పెట్టిన పెన్షన్ స్కీంను నేడు పది వెలకు పెంచాలని సంబంధిత మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, త్వరలోనే పెన్షన్ పెరిగేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే అ్న రైలును రవీంద్రకఖని రైల్వే స్టేషన్ లో నిలుపుదల చేస్తామని పేర్కొన్నారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వేంకస్వామి మాట్లాడుతూ ఎన్నికల్లో గెలిచిన మూడు నెలల్లోనే బ్రిడ్జిని ప్రారంభించాలని దృఢంగా ఉన్నప్పట్టికీ గుత్తేదారుడుకి రావల్సిన నిధులు, భూ నిర్వాసితులకు అందాల్సిన నష్ట పరిహారం పూర్తి స్థాయిలో రాకపోవడంతో కొంత ఆలస్యమైందని, వెంటనే వారికి రావల్సిన నిధులు మంజూరు చేయించి పనులను వేగవంతం చేయడం, బ్రిడ్జిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రెయినేజీలు, మంచినీటి సౌకర్యార్థం కొరకు స్పెషల్ డెవలప్మెంట్ నిధులు మంజూరు చేపించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతామని తెలిపారు. అలాగే విద్యా, వైద్య రంగానికి పెద్ద పీట వేస్తామని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రెండు వంద కోట్ల రూపాయలతో నూతన ఓరవడితో విద్యాలయాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. అలాగే సన్నబియ్యం, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్, ఐదు వందల రూపాయలకే వంట గ్యాస్ ఇవ్వడంతో పాటు, రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువకులకు నాల్గు లక్షల రూపాయల రుణాలను త్వరలోనే మంజూరు చేస్తానని, ప్రతి నిరుద్యోగి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ప్రారంభోత్సవానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘునాథ్ రెడ్డి, అధికార ప్రతినిధి శ్రీనివాస్, మాజీ చైర్మన్ జంగం కళ, వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, నాయకులు గాండ్ల సమ్మయ్య, అబ్దుల్ అజీజ్, యాకూబ్ అలీ, నీలం శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గాన్ని కట్టు బానిసత్వానికి గురి చేయడమే బిజెపి లక్ష్యం

### ఐఎఫ్టీయు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



**అగ్నిధార న్యూస్,( రామగుండం) :** కార్మికవర్గాన్ని కట్టుబానిసత్వానికి గురిచేయడమే లక్ష్యంగా ఆర్ఎస్ఎస్,బీజేపీ సర్కార్ కుట్ర చేస్తుందని ఐ ఎఫ్ టీ యు జాతీయ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ ఆరోపించారు.మంగళవారం గోదావరిఖని ఐఎఫ్టియు కార్యాలయంలో ఐ ఎఫ్ టీ యు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక చట్టాలు,బిజెపి,ఆర్ఎస్ఎస్,మోడీ సర్కార్ ఫాసిస్ట్ పాలన కార్మికవర్గానికి,రైతాంగానికి ఇతర పీడిత వర్గాలకు శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.దేశభక్తి,స్వదేశీ,జాతీయత,మేక్ ఇన్ ఇండియా,అచ్చే దిన్,వికసిత్ భారత్ వంటి నినాదాలతో ప్రభుత్వరంగం సహా సహజ వనరులను,దేశ సంపదను కారుచౌకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తోందని మండి పడ్డారు.కార్పొరేట్ పెట్టుబడుల రక్షణ,వారి లాభాలు పెంచేందుకు మోడీ వారి ప్రతినిధిగా,సిఈఓ గా పనిచేస్తున్నాడని ఎద్దేవా చేశారు.నాలుగు లేబర్ కోడ్స్ బిల్స్ తేకముందే స్టార్టప్,ఎస్.ఈ.జెడ్, పెద్ద మాల్స్ కి కార్మిక చట్టాల అమలు నుండి మినహాయింపు ఇచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇన్ఫోసిస్,ఎల్.అండ్.టి, జిందాల్,ఆదాని,అంబానీ సంస్థలు వారానికి 70 నుండి 90 గంటల పని దినం కోసం తమ చైర్మన్లు,సీఈఓ ల ద్వారా మానసిక యుద్ధం సాగిస్తున్నాయని తెలిపారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అమలుకు విధివిధానాలు రూపొందించాయని, కొన్ని నాన్ బీజేపీ ప్రభుత్వాలు బేషరతుగా అమలుకు నిరాకరిస్తే,మరికొన్ని షరతులతో అమలు చేస్తామనీ చెప్పడంతో వరసగా వాయుదా పడుతున్నాయన్నారు.పెట్టుబడిదారీ వర్గాలు ఐఏ ఆధారంగా పనిగంటలు పెంచి అనేక రెట్లు నిరుద్యోగాన్ని పెంచుతాయని,ఒకవైపు లేబర్ కోడ్లు,మరోవైపు ఐ ఏ జతకలిసి దేశాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టుతున్న అన్నారు.ప్రభుత్వరంగ పరిశ్రమల్లో పర్మనెంట్ కార్మికులకు బదులు కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్కీమ్ వర్కర్లను కార్మికులుగా కూడా గుర్తించడం లేదని వాపోయారు.లేబర్ కోడ్లు రద్దు చేసి,గత కార్మిక చట్టాలను కొనసాగించాలని,ఔట్ సోర్సింగ్,కాంట్రాక్ట్,స్కీం వర్కర్లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఐ.కృష్ణ ,ఎం శ్రీనివాస్,జిల్లా నాయకులు ఏ.వెంకన్న,ఈ నరేష్,బి.అశోక్,చిలుక ంకర్,ఈ.రామకృష్ణ,ఐ.రాజేష్,గుండేటి,కొంద్ర మొగిలి, ఎడ్ల రవికుమార్,బి.బుచ్చయ్య,బి.కొమురయ్య పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య రాకుండా చూడాలి




### త్రాగునీటి సరఫరపై అధికారులతో సమీక్ష.

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, ఏప్రిల్ 15 :-** వేసవి కాలంలో త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మాట్లాడారు.. త్రాగు నీటి సరఫరపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వేసవి కాలంలో ఎక్కడ త్రాగు నీటి సరఫరా కొరత రాకుండా జాగ్రత్తలు వహించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు ఎక్కడ త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడవద్దని కలెక్టర్ తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా తప్పనిసరిగా ఉండాలని, అవసరమైన చోట తాత్కాలిక ప్రత్యామ్నాయ పనులు చేపట్టుటకు ప్రతిపాదనలు సమర్పిస్తే నిధులు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ, ఈఈ మిషన్ భగీరథ గ్రీడ్ పూర్ణ చందర్ రావు, ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్లు, పాల్గొన్నారు.



# నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ టాస్క్ సి ఓ ఓ ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్ రెడ్డి పర్యటన వివరాలు.తర్నికల్ గ్రామం కొండ్ల జంగయ్య కుమార్తె వివాహ 11:30 గంటలకు బాలాజీ గార్డెన్స్ పాలెం, జిల్లా నాగర్ కర్నూల్, కల్వకుర్తి మండలం జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన దుడ్డు మహేష్ యాదవ్ వివాహ మధ్యాహ్నం 1:00 గంటలకు సి కె ఆర్ ఫంక్షన్ హాల్,జిల్లెల్ల గ్రామానికీ చెందిన కాంగ్రెస్ నాయకులు ఎముక రవి సోదరుడు ఎముక రాము వివాహ మధ్యాహ్నం 1:30 గంటలకు వి డి ఎన్ ఫంక్షన్ హాల్ కొత్ర ‘X రోడ్,జంగరెడ్డి పల్లి గ్రామానికి చెందిన దుడ్డు పర్వతాలు కూమార్తె వివాహ మధ్యాహ్నం 2:00 గంటలకు ఆకృతి గార్డెన్స్ వెల్దండ,తలకొండపల్లి మాజీ ఎంపీటీసీ అనేమోని జంగయ్య యాదవ్ కుమారుడి వివాహ మధ్యాహ్నం 2:30 నిమిషాలకు చుక్కపూర్ ఆర్ సి కన్వెన్షన్ హాల్,రావిచేడ్ గ్రామనికి చెందిన బిక్షపతి ముదిరాజ్ కుమార్తె వివాహ మధ్యాహ్నం 2:45 నిమిషాలకు యాట నర్సింహ గార్డెన్ మక్త మందారం ‘X రోడ్కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు, అందుబాటులో ఉన్న నాయకులు,అభిమానులు,శ్రేయోభిల ాషులందరూ పాల్గొనగలరు.

బుధవారం 16 ఏప్రిల్ 2025
అగ్నిధార



# అల్లు అర్జున్ కి హీరోయిన్ల సమస్య?

పుష్ప 2 తర్వాత అల్లు అర్జున్ ఎవరితో సినిమా చేస్తాడా అనుకుంటే తమిళ దర్శకుడు అట్లీకే ఓటేశాడు. త్రివిక్రమ్ పేరు కూడా వినిపించింది కానీ అట్లీతో ప్రాజెక్ట్ ఉంటుందని ఈ మధ్య అధికారికంగానూ ప్రకటించారు. ఇక్కడివరకు బాగానే ఉంది. కాకపోతే హీరోయిన్లు ఎవరనే దగ్గర డిస్కషన్స్ జరుగుతున్నాయి. బన్నీ-అట్లీ సినిమాని ఇంటర్నేషనల్ లెవల్లో తీయబోతున్నారు. ఈ మేరకు అనౌన్స్ మెంట్ వీడియోలో దీని గురించి హింట్ ఇచ్చేశారు. కాబట్టి బన్నీకి సరిపోయే హీరోయిన్లని తీసుకోవాలి. ప్రస్తుతానికి తెలుగులో పెద్దగా ఆప్షన్స్ కనిపించట్లేదు. అందుకే బాలీవుడ్ వైపు చూస్తున్నారట. ఇప్పుడైతే జాన్వీ కపూర్, దిశా పటానీ పేర్లు వినిపిస్తున్నారు. వీళ్లు కన్ఫర్మా కాదా అనేది ఇంకా డిసైడ్ కాలేదు. కాకపోతే ఎవరి డేట్స్ అందుబాటులో ఉన్నాయనే దానిబట్టి హీరోయిన్లని తీసుకోవాలని అనుకుంటున్నారట. మొత్తంగా అ?ల్లు అర్జున్ సరసన ముగ్గురు భామలు కనిపించబోతున్నారని తెలుస్తోంది. మరి ఆ లక్కీ ఛాన్స్ ఎవరికి దక్కుతుందో చూడాలి.



## పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్

కన్నడ స్టార్ హీరో శివరాజ్‌కుమార్ మరోసారి తెలుగు ప్రేక్షకులను అలరించనున్నారు. రామ్ చరణ్ హీరోగా నటిస్తోన్న పెద్ది సినిమాలో కీలక పాత్రలో కనిపించనున్నారు. బుచ్చిబాబు సనా డైరెక్షన్‌లో వస్తోన్న ఈ మూవీ షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో జరిగింది. ఈ షెడ్యూల్‌లో శివరాజ్ కుమార్ కూడా పాల్గొన్నారు. ?అమెరికాలో క్యాన్సర్ చికిత్స చేయించుకుని కోలుకున్న తర్వాత షూటింగ్‌కు హాజరయ్యారు. అయితే తెలుగులో మాత్రమే కాకుండా కన్నడలోనూ పలు సినిమాల్లో నటిస్తున్నారాయన. కన్నడ ?స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి నటిస్తోన్న 45 మూవీలో శివరాజ్ కుమార్ కీ రోల్ ప్లే చేస్తున్నారు. ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్ శివుడిగా, ఉపేంద్ర యముడిగా, రాజ్ బి శెట్టి మార్కండేయగా కనిపించనున్నారు. తాజాగా ఈ మూవీ ప్రమోషన్లలో భాగంగా హైదరాబాద్‌లో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సమావేశంలో ఉపేంద్రతో పాటు శివరాజ్‌కుమార్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ చరణ్ పెద్ది సినిమాకు సంబంధించిన పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ.. 'రామ్ చరణ్ పెద్ది మూవీ కోసం 2 రోజులు షూట్ చేశా. ఆ రెండు రోజులు చాలా సరదాగా అనిపించింది. తొలిసారి తెలుగులో మాట్లాడా. డైరెక్టర్ చాలా గుడ్ పర్సన్. నా షాట్‌ను ఆయన అభినందించారు. రామ్ చరణ్ బిహేవియర్ వెరీ గుడ్. ఈ సినిమాలో తొలిసారిగా తెలుగులో డైలాగ్ చెప్పాను. పెద్దిలో నా రోల్ చాలా స్పెషల్. బుచ్చిబాబు స్క్రిప్ట్ చాలా నచ్చింది. నాకు కీమో థెరపీ కంప్లీట్ చేసిన 4 రోజులకే మళ్లీ షూటింగ్ మొదలుపెట్టాను.. టీమ్ అందరూ ఇచ్చిన సపోర్ట్ తోనే షూట్ చేయగలిగాను' అని అన్నారు. ప్రస్తుతం ఐపీఎల్ సీజన్ నడుస్తుండడంతో బెంగళూరు కప్ ?కొట్టాలని కోరుకుంటున్నారా? అని మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా.. ఈ సాలా కప్ నమ్దే అని శివరాజ్ కుమార్ తన మద్దతు ప్రకటించారు. ఆర్సీబీకి కూడా ఒక్కసారి కప్ కొట్టే ఛాన్స్ ఇవ్వండని కోరారు.

## ఆ అమ్మాయిని కలిసేందుకు వైజాగ్ వచ్చేవాడిని..
## హీరో నాని స్టన్నింగ్ కామెంట్స్



నేచురల్ స్టార్ నాని నిర్మాతగా, హీరోగా అదరగొడుతున్నాడు. ఆయన లీడ్ రోల్‌లో హిట్ 3 అనే చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీని దర్శకుడు శైలేష్ కొలను తెరకెక్కిస్తున్నాడు. ఈ మూవీ ట్రైలర్ సోమవారం రిలీజ్ కాగా, ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో నేచురల్ నాని తన పర్సనల్ సీక్రెట్స్ బయటపెట్టారు. 'హిట్- 3' సినిమా ట్రైలర్? లాంచ్ ఈవెంట్ విశాఖపట్టణం నగరంలో జరగగా, ఈ సందర్భంగా విశాఖతో తనకి ఉన్న అనుబంధాన్ని షేర్ చేసుకున్నారు. నా పెళ్లికి ముందు దాదాపు 15 ఏళ్ల కిందట ఇక్కడికి ఓ అమ్మాయిని కలవడానికి వచ్చేవాడని. తర్వాత ఆ అమ్మాయినే పెళ్లి చేసుకున్నాను. అలా నాకు వైజాగ్?తో స్పెషల్ బాండ్? ఏర్పడింది. అప్పుడైనా, ఇప్పుడైనా వైజాగ్?కు వచ్చింది ప్రేమ కోసమే. వేరే ఎక్కడికి వెళ్లినా నన్ను వాళ్లు అన్న లేదా తమ్ముడిలా చూస్తారు. కానీ, వైజాగ్ వచ్చినప్పుడు మాత్రం అల్లుడిలాగే చూస్తారు అంటూ నాని తన భార్య, వైజాగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇక హిట్ 3 చిత్రం బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రం కాగా, ఈ సినిమాకి నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 01న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో మేకర్స్ ప్రమోషనల్ కార్యక్రమాలు నిర్వహించారు.



# బాలే.. అస్సలు బాలేదు..
# ఎన్టీఆర్ ఎందుకు మరీ ఇంత సన్నగా అయ్యారు..!

యంగ్ టైగర్ ఎన్టీఆర్ పాత్ర కోసం తన బాడీని మార్చుకుంటారనే విషయం మనందరికి తెలిసిందే. ముందు బొద్దుగా కనిపించి ఆ తర్వాత సన్నబడ్డారు. కృష్ణవంశీ రూపొందించిన ఎమోషనల్ రివేంజ్ డ్రామా %-%రాఖీ%-% వరకు ఎన్టీఆర్ కాస్త లావుగానే ఉన్నారు. అయితే రాజమౌళితో సినిమా చేయాలంటే బరువు తగ్గాల్సిందేనని కండీషన్ పెట్టడంతో యమదొంగ చిత్రంలో చాలా స్లిమ్‌గా కనిపించి అందరిని ఆశ్చర్యపరిచారు. రభస వరకు ఎన్టీఆర్ అదే బాడీని మెయింటైన్ చేస్తూ వచ్చారు. టెంపర్ నుండి కాస్త పెరగడం మొదు పెట్టారు. జనతాగ్యారేజ్ లో కొంత బొద్దుగా కనిపించిన ఎన్టీఆర్ ఆ తరువాత కొంత తగ్గినట్టు కనిపించారు. ఇక దేవరలో బాగానే ఉన్నారు. కాని ఆ తరువాత ఎన్టీఆర్ ఫిజిక్‌లో డ్రాస్టికల్ ఛేంజ్ కనిపించింది. ఇటీవల ఎన్టీఆర్ ఎప్పుడు కనిపించిన చాలా సన్నగా కనిపిస్తున్నారు. ఎందుకు ఎన్టీఆర్ ఇంత సన్నాగా మారాడు, జూనియర్ ముఖంలో మునుపటి గ్లో కనిపించడం లేదని, ఇలా తగ్గడం ప్రమాదకరం అని వాపోతున్నారు. ప్రశాంత్ నీల్ సినిమా కోసం ఇలా తగ్గాడా అని కొందరు ముచ్చటించుకుంటున్నారు. ఎన్టీఆర్ స్క్రీన్‌పై కనిపిస్తే ఓ సింహంలా ఉంటాడని, అలాంటి ఆయనని మరీ బక్కపలచకగా చూడలేకపోతున్నామని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. దీనిపై కళ్యాణ్ రామ్ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. ప్రస్తుతం కళ్యాణ్ రామ్.. అర్జున్ %o/శీ% వైజయంతి మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉన్ననేపథ్యంలో ఎన్టీఆర్ ఎందుకు సన్నగా అయ్యారు.. మీరేమైనా ట్రైనింగ్ ఇచ్చారా.. ? అని అడగ్గా.. ఆయన ఆసక్తికర సమాధానం ఇచ్చారు. "ఎన్టీఆర్ ఓ సూపర్ స్టార్. ఇప్పుడు ఆయన పాన్ ఇండియా స్టార్. నేషనల్ లెవల్ కు ఆయన స్థాయి చేరింది. దేశంలోనే టాప్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తో సినిమా చేస్తున్నాడు. వాళ్లిద్దరికీ నేను సలహాలు ఇస్తానా..? నేను, తారక్ ఏం చేసినా సినిమా కోసమే.." అంటూ చెప్పుకొచ్చారు. దీంతో ప్రశాంత్ నీల్ సినిమా కోసమే ఎన్టీఆర్ ఇలా మారాడేమో అని అందరు ముచ్చటించుకుంటున్నారు.

## తన సోయగాలతో ఊరిస్తున్న రుక్మిణి వసంత్



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com